# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 22-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:124 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### పాస్ వర్డ్ లీక్...

పాస్‌వర్డ్‌లు లీక్ అయ్యాయో లేదో తెలుసుకోవడం, మరియు ఆన్‌లైన్ ఖాతాలను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో చాలామందికి తెలియదు. ఈ టెక్ యుగంలో హ్యాకింగ్ ఎంతో సులువుగా మారిపోయిన తరుణంలో, పటిష్టమైన పాస్ వర్డ్ లు ఉండడం చాలా అవసరం. అలాగే ఆన్‌లైన్ ఖాతాల భద్రతను కట్టుదిట్టంగా కొనసాగించడం కూడా ఓ సవాలుగా మారిపోయింది.

### హనీమూన్ హత్య

మేఘాలయ హనీమూన్ హత్య కేసులో నిందితురాలు సోనమ్ రఘువంశీని పరామర్శించేందుకు ఆమె కుటుంబ సభ్యులెవరూ రాలేదు. రాజా రఘువంశీ హత్య కేసులో నిందితురాలిగా ఉన్న సోనమ్ గత నెల రోజులుగా షిల్లాంగ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంది. అయినప్పటికీ, ఆమెను చూసేందుకు కుటుంబ సభ్యులు ఎవరూ జైలుకు రాకపోవడం గమనార్హం.

## మన తెలుగు బిడ్డను
# ఉత్సాహపరుద్దాం

- ఫిడే మహిళల వరల్డ్ కప్ లో సెమీస్ చేరిన కోనేరు హంపి
- ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళగా రికార్డు
- హంపిపై ప్రశంసల వర్షం







## రాష్ట్రంలో మెజార్టీ పరిషత్‌లు
# గెలుచుకుంటాం

**రేవంత్ రెడ్డికి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చింది**

- ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయి
- తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఇదివరకు ఏపీలో 10 ఎకరాలు వచ్చేదన్న హరీశ్ రావు
- ఇప్పుడు ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తోందన్న మాజీ మంత్రి
- మరో రెండేళ్లు కాంగ్రెస్ పాలన కొనసాగితే భూముల రేట్లు సగానికి పడిపోతాయి
- నాడు అశోక్ నగర్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు పత్తా లేడు

హైదరాబాద్,జూలై21,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఏపీలో పది ఎకరాలు వచ్చేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఏపీలో ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు.ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ, మరో రెండేళ్లు కాంగ్రెస్ పాలన కొనసాగితే భూముల రేట్లు సగానికి పడిపోతాయని అన్నారు.కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు.

## బంగ్లాదేశ్‌లో పాఠశాలపై కూలిన
# యుద్ధ విమానం

- పైలట్‌తో పాటు ఒక విద్యార్థి మృతి
- మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆందోళన
- ఎఫ్-7బీజీఐ ఎయిర్‌క్రాఫ్ట్ కూలినట్లు బంగ్లా ఆర్మీ వెల్లడి




## నీట్ యూజీ-2025 కౌన్సెలింగ్
# రిజిస్ట్రేషన్లు ప్రారంభం

- దేశంలోని వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలు
- జులై 28 వరకు రిజిస్ట్రేషన్, చాయిస్ ఫిల్లింగ్
- సెప్టెంబరు 1న కోర్సులు ప్రారంభం




## ఈడీపై సుప్రీంకోర్టు
# ఆగ్రహం




## పదేళ్ల పాటు రాష్ట్ర క్రికెట్ వ్యవస్థను
# గుప్పిట్లో పెట్టుకున్నారు

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి**

- హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత ప్రమేయం
- చాలామంది క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని ఆరోపణ
- కేటీఆర్, కవిత, సంపత్ కుమార్‌లను విచారించాలని డిమాండ్
- వీరి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు తీవ్ర అన్యాయం జరిగింది
- హెచ్‌సీఏలో బీసీసీఐ రాజ్యాంగాన్ని ఉల్లంఘించారు








## సభలో నాకు మాట్లాడేందుకు
# అవకాశం ఇవ్వడం లేదు

- ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్
- ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు





## విమాన ప్రమాదంపై విదేశీ మీడియా
# అసత్య ప్రచారం

**తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయి**

- ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక వచ్చిందన్న మంత్రి
- అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడి
- ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపాటు




న్యూఢిల్లీ,జూలై21,(నిజం చెపుతాం) గత నెల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని, దాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.




## తమిళనాడు సీఎం స్టాలిన్‌కు
# అస్వస్థత..

చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. సాధారణ నడకలో కళ్లు తిరిగిపడిపోయారు. తలతిరుగుడు కారణంగా చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. అపోలో హాస్పిటల్స్‌లోని మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ బిజి ఒక మెడికల్ బులెటిన్‌లో మాట్లాడుతూ, "అతని లక్షణాలను అంచనా వేస్తున్నారు. అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు." స్టాలిన్‌ను అన్నా సలైకి దూరంగా ఉన్న ఆసుపత్రిలోని గ్రీమ్స్ రోడ్ సౌకర్యానికి తరలించారు. ఆయన ఆరోగ్యం గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.కోయంబత్తూరు-తిరుప్పూర్ జిల్లాలను కవర్ చేసే రెండు రోజుల అధికారిక పర్యటనలో పాల్గొనడానికి సీఎం స్టాలిన్ జూలై 22న కోయంబత్తూరుకు చేరుకోనున్నారు.

## సంగారెడ్డి వోక్సెన్ యూనివర్సిటీలో
# విద్యార్థి ఆత్మహత్య

- బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న రుషికేశ్ ఆత్మహత్య
- క్యాంపస్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్న రుషికేశ్
- ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియో తీసుకున్న విద్యార్థి



సంగారెడ్డి జిల్లాలోని వోక్సెన్ విశ్వవిద్యాలయంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 19 ఏళ్ల రుషికేశ్ అనే విద్యార్థి క్యాంపస్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు అతడు సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. విశ్వవిద్యాలయ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, విద్యార్థి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రుషికేశ్ స్వస్థలం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సెల్ఫీ వీడియోను పరిశీలించిన అనంతరం వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

# రాష్ట్రంలోని మెజార్టీ పరిషత్‌లు గెలుచుకుంటాం

కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రుణమాఫీ 30 పైసలు, ఎగ్గొట్టింది 70 పైసలు అని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం రాష్ట్రంలోని 31 జిల్లా పరిషత్‌లలో 16-18 బీఆర్ఎస్ సొంతం చేసుకోబోతుందని తేలిందని అన్నారు. సిద్దిపేటలోని మెజార్టీ మండలాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేది, కాంగ్రెస్ హయాంలో ఎలా అయిందో ప్రజలకు అర్థమైందని అన్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.కేసీఆర్ పదేళ్ల కాలంలో లక్షా 68 వేల ఉద్యోగాలు ఇచ్చారని ఆయన వెల్లడించారు. నాడు అశోక్ నగర్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు పత్తా లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి అశోక్ నగర్‌లో విద్యార్థులు, నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయని అన్నారు.

# బంగ్లాదేశ్‌లో పాఠశాలపై కూలిన యుద్ధ విమానం

బంగ్లాదేశ్‌లో విషాదకర విమాన ప్రమాదం సంభవించింది. బంగ్లాదేశ్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శిక్షణ యుద్ధ విమానం స్థానిక మైల్‌స్టోన్ పాఠశాలపై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పైలట్‌తో పాటు ఒక విద్యార్థి మృతి చెందగా, పలువురికి గాయాలైనట్లు సమాచారం. పాఠశాలలో విద్యార్థులు ఉన్న సమయంలోనే ఈ ప్రమాదం జరగడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. యుద్ధ విమానం కూలిపోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు వ్యాపించాయి. ఎఫ్-7బీజీఐ ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోయినట్లు బంగ్లాదేశ్ ఆర్మీ అధికార ప్రతినిధి ధృవీకరించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఎంతమంది మరణించారనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# నీట్ యూజీ-2025 కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

నీట్ యూజీ 2025 కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నేడు (జూలై 21) ప్రారంభమైంది. ఈ కౌన్సెలింగ్ ద్వారా దేశంలోని మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులలో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) ఈ మొత్తం ప్రక్రియను %ఎఎెఎ.అఱఎ.ఱఅ% అనే తమ అధికారిక వెబ్‌సైట్‌లో నిర్వహిస్తోంది. రిజిస్ట్రేషన్ మరియు చాయిస్ ఫిల్లింగ్ ప్రక్రియ జూలై 28 వరకు కొనసాగుతుంది. విద్యార్థులు ఈ గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించి, తమకు నచ్చిన కళాశాలలు మరియు కోర్సులను ఎంపిక చేసుకోవాలి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 1.3 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో దాదాపు 1 లక్ష ఎంబీబీఎస్ సీట్లు మరియు 28,000 బీడీఎస్ సీట్లు ఉన్నాయి. మొత్తం 775 విద్యా సంస్థలు ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నాయి.

# మన తెలుగు బిడ్డను ఉత్సాహపరుద్దాం

జార్జియాలో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ లో తెలుగు తేజం, భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి దూసుకుపోతోంది. వరల్డ్ కప్ సెమీస్ కు ఆమె చేరుకుంది. తద్వారా వరల్డ్ కప్ లో సెమీస్ కు చేరిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. నిన్న జరిగిన క్వార్టర్ ఫైనల్లో కోనేరు హంపి చైనాకు చెందిన యుక్సిన్ సాంగ్ పై 1.5-0.5 తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలో ఆమెకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కోనేరు హంపికి శుభాకాంక్షలు తెలియజేశారు. వరల్డ్ కప్ సెమీస్ కు చేరిన హంపికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని రేవంత్ అన్నారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళగా హంపి నిలవడం తెలుగు ప్రజలకు గర్వకారణమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. వరల్డ్ కప్ లో ఆమె ఘన విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. కోనేరు హంపికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.మరోవైపు ద్రోణవల్లి హారిక, దివ్య దేశ్ ముఖ్ మధ్య జరిగిన క్వార్టర్స్ టైబ్రేకర్ కు వెళ్లింది. తొలి గేమ్ ను డ్రా చేసుకున్న వీరిద్దరూ... రెండో గేమ్ లోనూ పాయింట్స్ పంచుకున్నారు. ఈ క్రమంలో, వీరి టైబ్రేకర్ నేడు జరగనుంది.

# ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటాయింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది.ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసు విచారణకు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది.

# హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత ప్రమేయం: టీసీఏ కార్యదర్శి సంచలన ఆరోపణలు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పదేళ్ల పాటు రాష్ట్ర క్రికెట్ వ్యవస్థను వారు గుప్పిట్లో పెట్టుకున్నారని మండిపడ్డారు. చాలామంది క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హెచ్‌సీఏ అక్రమాలకు సంబంధించి కేటీఆర్, కవిత, సంపత్ కుమార్‌లను విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. వీరి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. వచ్చిన డబ్బులు ఎక్కడికి పోయాయని ఆయన ప్రశ్నించారు. హెచ్‌సీఏలో బీసీసీఐ రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని తెలిపారు. గురువారెడ్డి గతంలోనూ కేటీఆర్, కవితలపై ఆరోపణలు చేశారు.

# సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు.

# విమాన ప్రమాదంపై విదేశీ మీడియా అసత్య ప్రచారం

తుది నివేదిక వచ్చాకే ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు తెలుస్తాయన్నారు. అయితే, ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. "ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిబంధనల ప్రకారమే దర్యాప్తు చేపట్టాం. అంతర్జాతీయ ప్రొటోకాల్ ప్రకారమే దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదంపై ఏఏఐబీ (ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో) పారదర్శకంగా దర్యాప్తు జరుపుతోంది. కానీ, ఈ ఘటనపై విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ప్రాథమిక నివేదిక వచ్చింది. తుది నివేదికలో మరిన్ని వివరాలు తెలుస్తాయి. బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నా డేటాను రిట్రీవ్ చేశాం. బ్లాక్‌బాక్స్‌ను తొలిసారి డీకోడ్ చేయగలిగాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరకుండా చర్యలు తీసుకుంటున్నాం. విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణకు చర్యలు చేపట్టాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 21(నిజం చెపుతాం ఏటూరు నాగారం) ఏటూరు నాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో తెలుగు(1), వృక్ష శాస్త్రం (1), రసాయన శాస్త్రం (1), జంతు శాస్త్రం (1), కామర్స్ (1), కంప్యూటర్ సైన్స్ (2), అర్థశాస్త్రం (1), రాజనీతి శాస్త్రం (1), బోధించడానికి గాను అతిథి అధ్యాపకులను నియమించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక తెలియజేశారు. సంబంధిత సబ్జెక్ట్ పీజీ డిగ్రీ లో జనరల్, ఓ బి సి అభ్యర్థులు 55 శాతం మార్కులు, ఎస్. సి, ఎస్. టి అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉన్నవారు అర్హులు అన్నారు. పిహెచ్.డి., నెట్, సెట్, ఉన్న అభ్యర్థులకు ప్రధమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం కలిగి ఉన్నవారికి వెయిటేజ్ ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, అన్ని జిరాక్స్ కాపీలను ఈనెల 23 సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో సమర్పించాలని కోరారు. డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. నియామకం కమిషనర్, కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి నిబంధనలను అనుసరించి జరుగుతుందని తెలిపారు.

# శ్రీ పెద్దమ్మ దేవత ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానము

**- భారత రాష్ట్ర సమితి దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ గారికి ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ కమిటీ సభ్యులు**



డిండి జులై 21, నిజంచెపుతాం :డిండి మండలం తిప్పలనేని గౌరారం లో జరిగే శ్రీ శ్రీ పెద్దమ్మ దేవత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ నాయక్ కి ఆహ్వాన పత్రిక అందజేసి ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరిన ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనారు..

# డిండి మండల నూతన స్టేషన్ ఆఫీసర్‌గా సిహెచ్ బాలకృష్ణ



డిండి జులై 21, నిజంచెపుతాం : డిండి మండల నూతన స్టేషన్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ నేడు (సోమవారము) రోజున బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిండి మండలము స్టేషన్ ఆఫీసర్ విధులు నిర్వహించిన బోదాసు రాజు బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రల పరిరక్షణకు కృషి చేస్తానని, మండ లంలో అసాంఘీక కార్యక్రమాలు, అక్రమ మద్యం, గుడుంబా, గంజాయి రవాణా అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. ముఖ్యంగా స్థానిక రాజకీయ నాయకులు,వ్యాపారస్తులు తమకు సహకరించి, ప్రమాదాలను అరికట్టే విధంగా ముందుకు వెళ్ళాలని తెలిపారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి:ఎంఎ.ఇక్బాల్




ఆలేరు జూలై 21 (నిజం చెపుతాం) సిపిఎం అమరవీరులు కామ్రేడ్ ఎలుగల బాలయ్య,కామ్రేడ్ వడ్డేమాన్ శ్రీనివాసులుల వర్ధంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి,జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ.ఇక్బాల్ మాట్లాడుతూ అమరవీరులు బాలయ్య,శ్రీనివాసులు జీవితాంతం నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేశారు.కార్మికులు,రైతులు,పేదల సమస్యలపై ఎన్నో ఉద్యమాల్లో ముందుండి పోరాడారు.ఈ రోజు లాభాపేక్ష పెరిగినా,వారు చూపిన మార్గంలో మనం నడవాలి.వారి త్యాగాలకు గౌరవం నలిగిన వర్గాల కోసం శ్రమించడం ద్వారానే ఉంటుందని పేర్కొన్నారు.ఎలుగల బాలయ్య ఆలేరు పట్టణంలో భారత్‌నగర్,బీసీ కాలనీ,బీరప్పగడ్డ ప్రాంతాలలో ఇళ్ల స్థలాల కోసం సాగిన పేదల ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్,వడ్డేమాన్ బాలరాజు,ఘనగాని మల్లేశం,చెన్న రాజేష్,కాసుల నరేష్,వడ్డేమాన్ విప్లవ్,మద్దెల కుమార్,యాసారపు ప్రసాద్,చెక్క పరుశరాములు,ఎండి.ఖలీల్,మొరిగాడి అశోక్,మొరిగాడి అంజయ్య,ఘనగాని రాజు,గ్యార భాస్కర్,కొరుటూరి ఉపేందర్,బర్ల సిద్ధులు,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి గూడెం గ్రామంలో కుమ్మర సంఘం సమావేశం విజయవంతం

**- నూతన కమిటీకి ఏకగ్రీవంగా ఎంపిక**




ఆలేరు జూలై 21 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం రాష్ట్ర స్థాయి సంఘ ఆదేశాల మేరకు,సంఘానికి పూర్వ కాలం నుండి సేవలందిస్తున్న దరిపల్లి ప్రవీణ్ కుమార్ సూచనలతో జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు.ఈ సమావేశంలో సాయి గూడెం గ్రామ శాఖ నూతన కమిటీలో గ్రామ శాఖ అధ్యక్షునిగా గంగదారి పరమేష్,గ్రామ శాఖ ఉపాధ్యక్షునిగా గంగదారి సాయికిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరి ఉపేందర్ లు మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం,మన సంప్రదాయాలకు నిలయంగా ఉండాలి.ఐక్యతతో ఉన్నపుడు అభివృద్ధి సాధ్యమే.యువతలో నేతృత్వ లక్షణాలను ప్రోత్సహించి,మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఇన్ని రోజులుగా ఎదురు చూస్తున్న కల నెరవేరింది.ఇది మన సమాజానికి కొత్త శకం ప్రారంభం అని,సాయి గూడెం శాఖ అందరికీ ఆదర్శంగా నిలవాలని భావోద్వేగంగా తెలిపారు.ఈ సందర్భంగా మిగతా సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,చాలా రోజుల తర్వాత మన అందరి కల నెరవేరింది. ఇదే మంచి ప్రారంభం. మన కుల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశం గ్రామంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంఘం గ్రామ అభివృద్ధికి, కుల ఐక్యతకు,యువత భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గంగదారి సత్తయ్య,గంగదారి మహేందర్, గంగదారి పరమేష్ గంగదారి శ్రావణ్ కుమార్,గంగదారి మల్లేష్,గంగదారి శివప్రసాద్,గంగదారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరు కోసం.. నేను సైతం..





**- భారీ వ్యయంతో మొరం పోయించిన వైనం**
**- ఫణిగిరి నుండి వర్ధమానుకోట మెయిన్ బాటలో...**
**- రైతులు, యువకులు, హర్షం వ్యక్తం చేస్తున్న వైనం**
**- సామాజిక సేవలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ టీచర్ జంగిలి ఉపేందర్ రావు**

నాగారం జూలై 21. నిజం చెపుతాం ఊరు కోసం నేనున్నానంటూ భారీ వ్యయంతోసోమవారం ఫణిగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ టీచర్ జంగిలి ఉపేందర్ రావ్ తన సొంత ఖర్చులతో ఫణిగిరి నుండి వర్ధమానుకోట మెయిన్ బాటలో గుంతలు ఏర్పడి, రైతులు,యువకులు, ఇబ్బందులు పడుతున్నామని రైతులు,యువకులు అడుగగా స్పందించిన ఆయన మొరం పోయించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన ఊరు కోసం కుల, మత, అని భేదం లేకుండా సామాజిక సేవ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తన స్వంత ఖర్చులతో మొరం పోయించిన సందర్భంగా రైతులు, యువకులు, హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సింగిల్ విండో చైర్మన్ గుంట కండ్ల అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ నాగు సరస్వతి వెంకన్న, పెరమళ్ళ జాన్ వెస్లీ, మామిడి కృష్ణ, కల్లెట్లపల్లి రాములు, సూరయ్య, తిగుళ్ల వెంకన్న, తిగుళ్ల సురేష్, రామ్మూర్తి, బుక్కరాజు సోమయ్య, గట్టు రవి, ఎర్ర సాయిలు, ఆకారపు సోమయ్య, వెంకటయ్య, జన్నయ్య, జయ రాములు, కడారి సోమ నరసయ్య , రావుల లింగయ్య, మేడ సోమయ్య, ఎస్కే రఫీ, వేముల యాదగిరి, బత్తుల రామలింగయ్య, యాకూబ్ బలి, వల్లాల రామయ్య, వంగూరి ఆవులయ్య, యాదవ సంఘం యువకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# రామాపురంలో కల్తీ మద్యం తయారీ కేంద్ర

మేళ్ళ చెరువు మండలం జులై 21 నిజం చెపూతాం న్యూస్ మేళ్లచెరువు మండలం రామపురం గ్రామంలో ఒక సెట్లు కల్తీ మద్యం తయారీ తయారు చేస్తున్న ముఠాను స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సహాయం తో అరెస్టు చేయడం జరిగింది మేళ్ల చెరువు మండలం రామపురం గ్రామంలో చెందిన తోట శివ శంకర్ అనే వ్యక్తి సూర్య ప్రకాష్ అనే వ్యక్తి ఇంట్లో మరియు షెడ్యూల్ సుమారు 832 లీటర్ల స్పిరిట్ను నిల్వ చేయడం జరిగింది. కాళీ బాటిల్లో నింపి క్యాంప్స్ బిగించి నకిలీ లేబులను అతికించి అమ్మ ప్రయత్నం చేస్తుండగా విశ్వాస నియ సమాచారం మేరకు హైదరాబాదు ఎక్సేంజ్ టాస్క్ ఫోర్స్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ ఎక్సైంజ్ స్టేషన్సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడుల్లో 832 స్పిరిట్ తో



పాటు 325 లీటర్ల బాటిల్ నింపబడిన 35 కాటన్లు ఎంసీ విస్కీ బాటిల్ను స్వాధీనం చేసుకోవడం అయినది నకిలీ లేబుల్స్ మరియు ఎక్సైంజ్ హీల్స్ స్వాధీనం చేసుకోవడమైనది

# ఘనంగా గోరింటాకు పండుగ

హుజూర్ నగర్ జులై 21 నిజం చెపుతాం న్యూస్ స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో సోమవారం గోరింటాకు పండుగ వైభవంగా జరిగింది. మొదట శ్రీ విష్ణు, శ్రీ లక్ష్మి, శ్రీ రామానుజ అష్టోత్తరాలు, ద్రావిడ పారాయణం చేశారు. మహిళలందరూ గోరింటాకును తయారుచేసి అమ్మవారికి, స్వామివారికి అలంకరించారు. ఒకరికి ఒకరు చేతులకు గోరింటాకును పెట్టుకున్నారు. పట్టణ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రాధికా దేష్ముఖ్ ను మహిళలు ఇట్టి సందర్భంగా సన్మానించారు. అర్చకులు శేష వస్త్రాలతో సన్మానించి, ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు రంగభట్రా చార్యులు, మురళీ కృష్ణమా చార్యులు, ముడు%శీ%బై దామోదరా చార్యులు,మహిళలు కొత్త కళావతి, వంకాయల పద్మ,



భారతమ్మ, పిచ్చమ్మ, వెన్న పద్మ, కామిశెట్టి కళావతి, ఆరేటి లక్ష్మి, పొట్టుముత్తు సోమలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు

# నిరుపేదలకు అల్పాహారం పంపిణీ

నేరేడుచర్ల, జూలై 21(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి మనవరాలు బోధ నిధి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం పట్టణంలోని సుమారు 300 మంది నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డ్రిస్టిక్ చైర్ పర్సన్ బట్టుమధు, చల్లా ప్రభాకర్ రెడ్డి. క్లబ్ కార్యదర్శి యూసుఫ్, కోశధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, గుండ్రా సత్యనారాయణ, కోణతం ఆదిరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, చిలకరాజు శీను, వెంకటరెడ్డి, కోటేశ్వరావు, విశ్వనాథం, నాగార్జున, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి

**- బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి.**

నేరేడుచర్ల, జులై 21(నిజం చెపుతాం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి. సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సర్పంచ్లు లేక పోవడంతో రాష్ట్రంలోని 12, 161 గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన 1.9వ ఆర్థిక సంఘం నిధులు రూ. 11,170 కోట్లు వెనక్కిపోయినాయని, అవే నిధులు ఉన్నట్లుయితే గ్రామాలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందేవని అన్నారు. నేటి కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిలేక గ్రామాలు కుంటుపడ్డాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీని తీసుకవచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను ఆరు నెలల్లో అమలు చేస్తామని ఇంత వరకు కూడా అమలు చెయ్యలేక పోయిందని అన్నారు. 50శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే అది చెల్లదని తెలిసి కూడా అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రం అనుమతి కోసం పంపిచడం బీసీలను మోసం చేయడంమే అన్నారు. . ప్రజలు బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వంలోనే సురక్షితంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికల్లో ఒకసైనికుడిలా పనిచేసి



గ్రామాల్లో గులాబీ జెండాను ఎగురవేసే విధంగా కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు, నేరేడుచర్ల పిఎ. సి.ఎస్. చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, చిల్లిపల్లి మాజీ పీఎ.సీ.ఎస్ చైర్మన్ శ్రీనివాస్,బి ఆర్. ఎస్. పార్టీ నాయకులు నవీన్ కుమార్, హుస్సేన్, సుదర్శన్, శ్రీను, కోటి, రవిందర్, నాగార్జున, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ ఖార్గే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఐఎన్టీసీ నాయకులు

హుజూర్ నగర్ జులై 21 నిజం చెపుతాం న్యూస్ స్థానిక ఇందిరా భవన్ లో పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖార్గే 86వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఖర్గేకి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమాంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీర్ మల్లిఖార్జున్ ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్యబ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి...పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పాశం రామరాజు యాదవపార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్యకాల్వ పెద్ద



వేంకటేశ్వరావుచీకురి అంజయ్య గుండు సైదులు. గుండు అజయ్ తదితరులు పాల్గొన్నారు


# బహుజన కాలనీలో ఘనంగా బోనాల వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 21 (నిజం చెపుతాం):-నిజామాబాద్ నగరంలోని బహుజన కాలనీలో బంద పోచమ్మ బోనాల పండగ వేడుకలు సోమవారం నిర్వహించారు. నుడా ఛైర్మన్ కేశ వేణు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి



నిదర్శనం బోనాలు అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రామర్తి గోపికృష్ణ, వేణురాజ్, పార్థసారథి, రాజేశ్, మల్యాల గోవర్ధన్ హాజరయ్యారు. వీరిని ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ నాయకులు గంగ, జరీనా, రక్ష, బహుజన కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు సన్మానించారు.

# ఉప్పల్ డిగ్రీ కళాశాలలో అక్షర శరతి దాశరథి సాహిత్య సమాలోచన జాతీయ సదస్సు,







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 20 (నిజం చెపుతాం) మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా మంగళవారం తెలంగాణా సాహిత్య అకాడమీ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్, తెలుగు శాఖ ఆధ్వర్యంలో "అక్షర శరధి దాశరథి – దాశరథి సాహిత్య సమాలోచన" అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు జరుగనుందదని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, గౌరవ అతిథిగా కళాశాల విద్య సంయుక్త సంచాలకులు, డా.పి.బాలభాస్కర్ విశిష్ట అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు శాఖాధ్యక్షులు, డా.పిల్లలమర్రి రాములు , ఆత్మీయ అతిథిగా దాశరథి యాదిలో పుస్తక రచయిత, కవి , పరిశోధకులు డా.ఎం. వెంకటేశ్వర్లు( అడిషనల్ కలెక్టర్ రిటైర్డ్) తెలంగాణా భాషా చైతన్య సమితి సంపాదకులు డా .వి.జయప్రకాష్ పాల్గొననున్నారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విమర్శకులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్,ఆచార్య.చింతకింది కాశీం డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు,డా.ఎన్ రజిని , ఆత్మీయ అతిథిగా పి.అశోక్, ప్రధానోపాధ్యాయులు, జి.ప.ఉ.పా.ఉప్పల్, టిజిసిటిపి రాష్ట్ర అధ్యక్షులు డా.బి.బాల శ్రీనివాస్ గౌడ్, టిజిసిటిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి – డా. ఇ.బ్రిజేష్,ఉప్పల్ మండల విద్యాధికారిఆర్ రమణా రావ్ పాల్గొననున్నారు. అక్షర శరధి దాశరథి పేరున జరుగుతున్నదాశరథి సాహిత్య సమాలోచన సదస్సులకు అధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా.ఎస్ రఘు, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి డా.బాశెట్టి లత, ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్ నుండి డా.కోయి కోటేశ్వరరావు వ్యవహరించనున్నారు. పత్రసమర్పణ చేయుచున్న ప్రముఖులలో డా.నాళేశ్వరం శంకరం, (తెలంగాణా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు), డా.వి.శంకరయ్య (తెలంగాణా రచయితల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), డా.తిరునగరి శరత్చంద్ర (కవి, దాశరథి సినిమా గీతాలపై పరిశోధకులు, నిజాం కళాశాల), డా.అవుసుల భానుప్రకాష్ (అవధాని, పద్యసారస్వత పీఠం అధ్యక్షులు), డా. గడ్డం శ్యామల (గజల్ రచయిత్రి, విశ్రాంత సహ ఆచార్యులు), డా.బి. జయరాములు( అభ్యుదయ ప్రాచ్య కళాశాల ప్రాచార్యులు)డా.ఒజ్జెల శరత్ బాబు (కవి, ఉపాధ్యాయులు, పాఠ్యపుస్తక రచయిత), డా.పల్లెర్ల రామ్మోహన్ (కవి, వ్యాఖ్యాత ఉపాధ్యాయులు), డా.సమ్మెట విజయ( ప్రముఖ నాటక రచయిత్రి) డా. సిద్దెంకి యాదగిరి (కవి, కథా రచయిత), డా.సాగర్ల సత్తయ్య (కథా రచయిత, విమర్శకులు) డా.జక్కె పద్మ (సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల,హన్మకొండ) డా.గుంజికుంట్ల రామారావు (పరిశోధకులు, అధ్యాపకులు), పెద్దపల్లి తేజస్విని (పరిశోధక విద్యార్థిని) లు ఉన్నారు.పత్రసమర్పణ చేస్తున్నవారిలో వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు డా.బి.నర్సింహా( హయత్ నగర్) డా.చింతల రాకేష్ భవాని (ఇబ్రహీంపట్నం), జల్దా విశ్వనాథ్ కుమార్(ఉప్పల్), డా.వి.అరుణ్ కుమార్ (ఇందిరా ప్రియదర్శిని, నాంపల్లి) డా.మఠపతి మాంతయ్య (తార, సంగారెడ్డి), డా.వి.శంకరయ్య (ఎల్లారెడ్డి), డా.బి.కృష్ణవేణి (తొర్రూర్) డా.వెల్దండి శ్రీధర్ (నాగార్జున కళాశాల, నల్గొండ) డా.నందిగామ నిర్మల, (కెఆర్ఆర్ కోదాడ) డా.తండు కృష్ణకౌండిన్య (రామన్నపేట) డా.ఎం.రమేష్ బాబు(చేవెళ్ళ) డా. ఎం.చంద్రశేఖర్ (మహబూబ్ నగర్/కళాశాలవిద్య) డా.బి.స్వరూప రాణి (ఎంవిఎస్ మహబూబ్ నగర్) పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల నుండి డా.వింధ్యవాసినీ దేవి( క్లస్టర్ విశ్వవిద్యాలయం, కర్నూలు) శ్రీ. రాము దాసరి క్లస్టర్ విశ్వవిద్యాలయం, కర్నూలు) రాము దాసరి (క్లస్టర్ విశ్వవిద్యాలయం, కర్నూలు ) డా.ఎస్ దివిజాదేవి, (ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), గుంటూరు) డా.కపిల భారతి (భద్రాచలం) శ్రీ గజవెల్లి ఈశ్వర్ (తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల) డా. ఎం. రామస్వామి, (గిరిరాజ్ కళాశాల నిజామాబాద్) కె.ఉషారాణి(గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం )లు ఉన్నారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న మొట్ట మొదటి జాతీయ సదస్సులో సాహిత్య అభిమానులందరూ పాల్గొని అక్షర శరధి దాశరథికి శతజయంతి నివాళులు అందించాలని సదస్సు సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ కోరారు. కాగా, డా.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్, డా.సిహెచ్.సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య. కె.గీత, పి.విజయ్ కుమార్, డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాసరావు, డా. ఆర్ చంద్రసాగర్, వి.అరుణ, పి.సూర్య దీప్తారెడ్డి, ఎ.సాయిలు, దామోదర్, పుష్ప, షకీలా తదితరులు నిర్వహణ సంఘంలో ఉన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 21 (నిజం చెపుతాం):- రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యాంసుందర్ అగర్వాల్, కార్యదర్శిగా గోవింద్ జవహర్, కోశాధికారిగా జుగల్ జాజు, సహాయ కార్యదర్శిగా భరత్ పటేల్, ఉపాధ్యక్షుడిగా గంగారెడ్డి, బాబురావు, మోటూరి మురళి, డాక్టర్ నవీన్, క్లబ్ ట్రైనర్ ఆకుల అశోక్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా జ్ఞాన ప్రకాష్, డైరెక్టర్లుగా సతీష్ షా, రాజ్ కుమార్ సుబేదార్ ఎన్నికయ్యారు.



## గైనకాలజిస్ట్ వైద్యుల పోస్ట్‌లకు దరఖాస్తు చేసుకోండి

చర్ల జూలై 21 (నిజం చెపుతాం) గైనకాలజిస్ట్ వైద్యుల పోస్టులకు ఈనెల 26న కలెక్టరేట్లో ఎస్ 26 నెంబర్ అర్హులైన వైద్యులు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిహెచ్ఎస్ రవిబాబు కోరారు అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో ఒక పోస్టు. పాల్వంచ ఒక పోస్టు చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒక పోస్ట్ గైనకాలజిస్ట్ పోస్టుకు కాంట్రాక్టర్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు వేతనము 1.50 లక్షల నుండి2.50. లక్షల వరకు వేతన ఉంటుందని తెలిపారు అర్హులైన ఆసక్తిగల గైనకాలజిస్టు వైద్యులు దరఖాస్తు చేసుకోగలరని కోరారు.




## జూలై 23న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**- పి.డి.ఎస్.యు.ఎస్.ఎఫ్.ఐ,పి.డి ఎస్.యు,ఏ.ఐ.ఎస్.ఎఫ్.పి.డి. ఎస్.యు**




భద్రాచలం జులై 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతు ఇల్లందు పట్టణ కేంద్రంలో ఏలూరి లక్ష్మీనారాయణ భవనం నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్, ఎస్ఎఫ్ఐ,జిల్లా కమిటీ సభ్యుడు బి.కిషన్. పి డి ఎస్ యు ఇల్లందు పట్టణ కోశాధికారి గంగాధరి గణేష్, ఏ ఐ ఎస్ ఎఫ్.పట్టణ అధ్యక్షుడు ఈ.రాజేష్. పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు శ్యామ్ పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకుగత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8600 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని,గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు,అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు,మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలు నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి డి ఎస్ యు రాజోలు మహేష్,నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్. పి డి ఎస్ యు బి.భార్గవ్ ఏఐఎస్ఎఫ్ సాయి తదితరులు పాల్గొన్నారు.యండి

## గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం జులై 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ము గూడెం మండలం, కొత్త దంతేనం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారుపల్లెలు అభివృద్ధి కోరకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వంనిధులుకేటాయించినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున అభినందనలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణి

**- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జులై 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా మణుగూరు లో కొద్దిసేపటికి కురిసిన వర్షానికి గానుమణుగూరు మెయిన్ రోడ్ వ్యర్థాలతో కూడిన చెత్తతో నీటితో నిండిపోయింది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు, బాటసారులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. అని అంతేకాకుండా వీధి వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. డ్రైనేజీ సమస్యలపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన పట్టించుకోవడంలేదని రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని



డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలని. మణుగూరు కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయం రేణుక అక్షర మహిళా మండలి వారు డిమాండ్ చేశారు

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

మాడ్గుల జులై 21(నిజం చెపుతాం): ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్ గత రెండు సంవత్సరాల నుండి సొంత డబ్బులతో సుమారు 40 లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధికి ఖర్చు చేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి పతంలో తీసుకుపోవడానికి ప్రభుత్వ సహకారం అవసరం కాబట్టి సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ పార్టీకి



సంబంధం లేకుండా స్వచ్ఛందంగా తన సహాయ శక్తుల గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ కాంగ్రెస్ పార్టీ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ శ్రీనివాస్ గౌడ్, మాడ్గుల మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, నాయకులు కొండల్ రెడ్డి, హనుమంత రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డి, రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అజోల్లాతో వేసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు

**- వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ రావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జులై 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఉడతనేని గుంపులో వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ రావు రైతుల పొలాలను సందర్శించి, వరి పొలాలలో అజోల్లా వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించడం.అజోల్లా అనేది వేగంగా పెరిగే జలచర ఫెర్న్, దీనిని బయోఫెర్టిలైజర్, పశు గ్రాసం మరియు నీటి నాణ్యత మెరుగుదల వంటి వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు . ఇది నత్రజనిని స్థిరీకరించే మొక్క, ఇది వ్యవసాయంలో, ముఖ్యంగా వరి పొలాలలో నేల సారాన్ని పెంచడానికి విలువైనదిగా చేస్తుంది. అజోల్లా పశువులు మరియు కోళ్లకు పోషకమైన మేతగా కూడా పనిచేస్తుంది మరియు నీటి ఉపరితలాలను కప్పే దాని సామర్థ్యం కలుపు మొక్కలు



మరియు దోమలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో ఉడతనేని కోటేశ్వరరావు, ఉడతనేని శ్రీను, అజయ్ మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర, ఇందిరమ్మ ఇళ్లతో అద్భుత ఘట్టం!

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

పడమట నర్సాపురం,జులై 21 నిజం చెపుతాం న్యూస్ వైరావైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం గ్రామం వైరా నియోజకవర్గ ప్రజల సేవలో నా జీవితం ధన్యం,వారి ఆశీస్సులు నాకు కొండంత బలం ఈ మాటలు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి అక్షర సత్యాలు పడమట నర్సాపురంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం, ఆయన నిబద్ధతకు,ప్రజల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమకు నిదర్శనంగా నిలిచింది ఒక నాయకుడిగా కాకుండా ఇంటి సభ్యుడిలా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే రాందాస్ నాయక్ కృషి,నేడు పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నిజం చేసిందిఈ కార్యక్రమంలో శ్రీ లేళ్ల గోపాల్ రెడ్డి,తెల్లబోయిన మల్లికార్జున్,మొవ్వ శ్రీను, వెలగ తిరుపతిరావు, బాదావత్ హరీష్,బొర్రా నరసింహారావు,మొగిలిచర్ల సాయి,బోరం రమేష్, తెల్లబోయిన రామయ్య,ఉగ్గం రామకృష్ణ,ఆళ్ల అన్వేష్,షేక్ పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు వీరంతా రాందాస్ నాయక్ నాయకత్వాన్ని ప్రశంసించారుకలలు కనడం కాదు వాటిని



సాకారం చేయడమే నిజమైన నాయకత్వం అన్నట్లుగా రాందాస్ నాయక్ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల ఆశలను సజీవం చేశారు పడమట నర్సాపురం ప్రజలు,జిల్లా కాంగ్రెస్ నాయకులు లో లేళ్ల వెంకట్ రెడ్డి కి,మరియు మండల అధ్యక్షులు మంగీలాల్ కృతజ్ఞతలు తెలుపుతూనే, తమ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆయన చొరవ,పట్టుదల లేకుంటే ఈ ఘట్టం సాధ్యమయ్యేది కాదని వారు ఉద్వేగంగా పేర్కొన్నారు.

## ఎనిమిదవ తరగతి పాపపై వీధి కుక్కలు దాడి

**- భద్రాచలంలో ఘటన హుటాహుటన ఆసుపత్రికి తీసుకువెళ్లిన స్థానికులు**

భద్రాచలం జులై 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో 8వ తరగతి చదువుతున్న పాపపై వీధి కుక్కలు దాడి కలకలం రేపింది. స్కూల్ బ్యాగ్ ధరించుకొని వెళుతుండగా ఒక్కసారిగా కుక్కలు దాడి చేసినట్లు స్థానికులు తెలుపుతున్నారు. స్థానికులు గమనించి వెంటనే పాపను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళినట్లు సమాచారం. పట్టణంలోని కుక్కలు ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో విచ్చలవిడిగా స్వేర విహారం చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదని ప్రజలు వాపోతున్నారు. కుక్కల నియంత్రణకు అధికారులు చొరవ చూపించాలని



వేడుకుంటున్నారు. మరిన్ని ఘటనలు చోటు చూసుకోక ముందే కుక్కల బారి నుండి పిల్లలను, వృద్ధులను రక్షించాలి అని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా యంగల

బోనకల్: జూలై 21 నిజం చెపుతా ఓ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులుగా కలకోట గ్రామానికి చెందిన యంగల ఆనందరావు ఎన్నికయ్యారు. 1992లో ఏ ఐ ఎస్ ఎఫ్ మధిర మండల కార్యదర్శిగా, 1995 మధిర డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైయ్యారు. 1997 లో ఏ ఐ ఎస్ ఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1998 మధిర ఏ ఐ వై ఎఫ్ మధిర నియోజక వర్గ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1999 లో వ్యవసాయ కార్మిక సంఘం(ఏ ఐ కె ఎస్) ఉమ్మడి ఖమ్మం జిల్లా నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గా ఎన్నికయ్యారు. 2001 డి హెచ్ పి ఎస్( దళిత హక్కుల పోరాట సమితి) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1998, 2001, 2005, 2007, 2009, 2012, 2015, 2016, 2018 ల లో వరుసగా సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. 2019 మొదటి సారి సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 2022, 2025 లలో సిపిఐ మండల కార్యదర్శి గా ఆనందరావు వరుసగా ఎన్నికయ్యారు. చివరిగా మధిర లో రెడ్డి గార్డెన్ లో ఈ నెల 18, 19న సిపిఐ జిల్లా మహాసభలలో ఆనందరావుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గా చోటు దక్కింది.విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించి విద్యార్థులు సమస్యలు పరిష్కరించాడు. సిపిఐ నాయకుడిగా స్థానిక సమస్యలపై అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల మన్ననలను




పొందాడు. విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, దళిత నాయకుడిగా ఇటు ప్రజల మెప్పు తో పాటు జిల్లా పార్టీ పొందగలిగాడు. తెలంగాణ ఉద్యమంలో పలు మార్లు అరెస్టయి, వివిధ సందర్భాలలో జైలుకు సైతం వెళ్లడం జరిగింది. బోనకల్ సిపిఐ కార్యదర్శిగా మండలంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కష్టపడి శ్రమించారు. అటు సోదర పార్టీ సిపిఎం తో పాటు కాంగ్రెస్, టీఆర్ఎస్ తోనూ ఆయన మైత్రి కొనసాగించి అందరి మన్ననలు పొందారు. ఖమ్మం సిపిఐ జిల్లా కౌన్సిల్ లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యవర్గసభ్యులుగా ఆయన ఎన్నికావడం పట్ల సిపిఐ జిల్లా నాయకులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, జక్కుల రామారావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరావు, మండల కార్యవర్గ సభ్యులు ఆ కె న పవన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు, సీపీఎం నాయకులు, ఆయా పార్టీ నాయకులు తదితరులు ఆనందరావును కలిసి అభినందించారు.యంగల ఆనందరావు మాట్లాడుతూ.. అత్యంత ప్రాధాన్యత కలిగిన సిపిఐ జిల్లా కార్యవర్గంలో తనను ఎన్నుకున్న జిల్లా మహాసభల ప్రతినిధులకు, జిల్లా కౌన్సిల్ కి ఆయన ధన్యవాధాలు తెలియజేశారు. ముమ్ముందు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. యువతను ప్రోత్సహించడం తో పాటు కమ్యూనిస్టు పార్టీ లో రాణించేలా కృషి చేస్తానని తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సమాజానికి ఉపయోగపడదాం

**- సేవా సంకల్ప్ 14వ వార్షికోత్సవ ఇన్స్టలేషన్**




షాద్ నగర్ జులై 21 (నిజం చెపుతాం)బీ లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ 14వ వార్షికోత్సవ ఇన్స్టలేషన్ ప్రోగ్రాంను స్థానిక కేకేఆర్ కన్వెన్షన్ హాల్ షాద్ నగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా లయన్ రవి కుమార్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ లయన్ రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టారు. అదేవిదంగా క్లబ్ సెక్రటరీగా లయన్ విజేందర్ రెడ్డి, ట్రెజరర్ గా లయన్ శ్రీ రామ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా లయన్ లింగారెడ్డి మరియు ఇతర లయన్ సభ్యులందరు కూడ ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిదంగా నూతన సభ్యులను వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ శశికాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నూతన కార్యవర్గం సమాజానికి ఉపయోగ పడే ఎన్నో కార్యక్రమాలు చెయ్యాలి అని ఆశీర్వదించారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో అతిథులుగా డిస్ట్రిక్ట్ కాబినెట్ సభ్యులు లయన్ శరత్ చంద్రబాబు గారు, లయన్ ఎంవిఎస్ రంగయ్య, రీజియన్ చైర్మన్ లయన్ మనోహర్ రెడ్డి, లయన్ రాజు, ప్రోగ్రాం చైర్మన్ లయన్ అమరేందర్ రెడ్డి, కో చైర్మన్ డాక్టర్ శివానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ అఫ్ సెర్మనీగా లయన్ మదన్ మోహన్ రెడ్డి, లయన్ శివ నాగయ్య నిర్వహించారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అధికారులు పాల్గొన్నారనీలయన్స్ క్లబ్ అఫ్ సేవా సంకల్ప్ సెక్రటరీ లయన్స్ విజేందర్ రెడ్డి తెలిపారు..

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక



మాడ్గుల జులై 21(నిజం చెపుతాం): ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్ గత రెండు సంవత్సరాల నుండి సొంత డబ్బులతో సుమారు 40 లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధికి ఖర్చు చేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి పతంలో తీసుకుపోవడానికి ప్రభుత్వ సహకారం అవసరం కాబట్టి సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ పార్టీకి సంబంధం లేకుండా స్వచ్ఛందంగా తన సహాయ శక్తుల గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ కాంగ్రెస్ పార్టీ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ శ్రీనివాస్ గౌడ్, మాడ్గుల మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, నాయకులు కొండల్ రెడ్డి, హనుమంత రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డి, రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డెన్ డైమండ్స్ షోరూమ్ లో న్యూ ప్రొడక్ట్ పోస్టర్ లాంచ్ ..




శేరిలింగంపల్లి, జులై 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కొండాపూర్ ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ , డైమండ్స్ తమ కొండాపూర్ షోరూంలో డైమండ్స్ షోని ప్రారంభించింది, మలబార్ గోల్డ్ , డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ ఈ సంస్థ తమ కొండాపూర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారుఈ డైమండ్ షోని వినియోగదారులు శ్రేయోభిలాషులుమలబార్ గోల్డ్ , డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారుఈ డైమండ్ షోలో రోజూధరించే నగలు,వివాహ ఆభరణాలు లైట్ వెయిట్ ఆభరణాలు పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ కొండాపూర్ షోరూంలో జులై.22 /నుండి.27 జూలై 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది.వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసినరోజుధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది.ఈ డైమండ్ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి, బంగారు ఆభరణాలు, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, మరియు వజ్రాభరణాల వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు పొందవచ్చు అని తెలిపారు.

# వర్షంలో కూడ ఆగని సంక్షేమ పదకాలు...







**- రేషన్ కార్డు అంటే ఆహార భద్రత**
**- 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు**
**- అభివృద్ధి, సంక్షేమం ,జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం**
**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

మధిర .బోనకల్.నిజం చెపుతాం.రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారుఅత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్దిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దుల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

# మంద కృష్ణ మాదిగ సభకు అధిక సంఖ్యలో తరలిన కేశంపేట నేతలు

కేశంపేట జులై 21 (నిజం చెపుతాం) నేడు అమనగల్ లో నిర్వహించే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలి అని పెన్షన్ పైసలను ఎగగొట్టడం రేవంత్ సర్కార్కు భావ్యం కాదు అని ప్రభుత్వం వికలాంగ చేయూత పెన్షన్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి కోరారు. మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథి ఈరోజు అమన్ గల్ సభకు కేశంపేట మండల వ్యాప్తంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులు పెన్షన్ దారులందరూ అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్ రూ 6000 కు అలాగే అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4000 పెంచి అర్హులైన ప్రతిఒక్కరికి అందజేయాలని కోరారు అమనగల్ మండల కేంద్రంలో విహెచ్పిఎస్- ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరిగింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా నెలకు వెయ్యి కోట్ల చొప్పున 18 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను పక్కదారి పట్టించి కాళ్లు, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ డబ్బులను ఎగగొట్టడం రేవంత్ రెడ్డి సర్కార్ కు తగదని మండిపడ్డారు. నిస్సహాయ స్థితిలో ఉండి కేవలం పెన్షన్ మీదనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగులు, ఆసరా పెన్షన్ దార్లను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని, కండరాల క్షీణత తీవ్రస్థాయి వైకల్యం ఉన్నా వారికి నెలకు 15 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి,నేటికి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. పెన్షన్ దారుల పొట్టగొడుతూ ప్రభుత్వం దగా చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు మౌనం వహించడం దారుణమని అన్నారు. పెన్షన్ దారుల బాధలు, ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడటం లేదు, కనీసం ప్రతిపక్షాలు, పార్టీలకు కూడా కనబడవా అని ప్రశ్నించారు. వికలాంగుల ఆసరా పెన్షన్ దారుల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్తామని, ఆగస్టు 13 లోపు పెన్షన్ పెంచకపోతే హైదరాబాదులో వికలాంగులు ఆసరా పెన్షన్ దారులతో యుద్ధమే కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు 21న అమన్ గల్ కల్వకుర్తి రోడ్డు శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు చేయూత పెన్షన్ దారుల ఆవేదన జిల్లా సన్నాహక సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు కర్రె మైసయ్య, జిల్లా అధ్యక్షురాలు యాదమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు అల్వాల యాదయ్య, రమేష్, మల్లేష్, కె. మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు సరే అక్రమాలకు అదుపేది

**- పర్మిషన్లు ఇచ్చేది దేవుడెరుగు కానీ అక్రమాలకు అడ్డు లేదు..**
**- ఒక ట్రాక్టర్ ఇసుకకు మూడు నుంచి నాలుగు వేలు వసూలు..**
**- మట్టికి 600 నుండి 1000 రూపాయల వరకు వసూలు..**
**- సంబంధిత అధికారుల మౌనం వెనుక మతలబ్ ఏమి..?**




మాడ్గుల జూలై 21(నిజం చెపుతాం): ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి మానవ దృక్పథంతో ఇసుకకు పర్మిషన్లు ఇస్తుండగా ఇదే అదునుగా చూసుకొని ట్రాక్టర్ల యజమానులు ఇందిరమ్మ లబ్ధిదారులకు సమీపంలో ఉన్న వాగుల నుంచి ఇసుక తీసుకురావడానికి ట్రాక్టర్ ఇసుకకు 4వేల నుంచి 5వేల రూపాయలు వసూలు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను నిండా ముంచుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని లబ్ధిదారులు ప్రాధేయ పడుతున్నారు.ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం గగనమవుతున్న తరుణంలో ప్రభుత్వమే ముందుకు వచ్చి స్టీలు సిమెంటు ధరలు తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తుండగా సమీప ప్రాంతంలో ఉన్న ఇసుకను,మట్టిని తీసుకురావడానికి ట్రాక్టర్ల యజమానులతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు.ట్రాక్టర్ల యజమానులు ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద పర్మిషన్లు తీసుకొని అరకొర ట్రిప్పులు అధిక ధరలకు పోస్తూనే వేరే వారికి అనుమతులు లేకున్నా అక్రమంగా సరఫరా చేస్తూ డబ్బులు దండుకుంటున్న పర్మిషన్ ఇచ్చిన ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకపోవడం వెనుక మామూల మత్తు దాగుందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.పునాది లేపిన తర్వాత మట్టి నింపడానికి సైతం ట్రాక్టర్ల యజమానులు అధిక ధరలకు తీసుకువచ్చి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జేబులను కుదేలు చేస్తున్నారు, వ్యవసాయ అనుబంధంగా తెచ్చుకున్న ట్రాక్టర్ల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ దందాలు చేస్తున్న పోలీస్,తాహసిల్దార్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ట్రాక్టర్ల యజమానుల అక్రమ దందాకు అడ్డు అదుపు లేకుండా పోయినందున సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకునేందుకు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

# మియాపూర్ బోనాల మహోత్సవాల్లో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్..



శేరిలింగంపల్లి, జులై 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మియాపూర్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మ తొట్టెల శోభాయాత్ర మీసేవా ప్రభుత్వ పాఠశాల రోడ్, మియాపూర్ ఆర్గనైజర్ల ఆహ్వానంపై యలమంచి ఉదయ్ కిరణ్ , రాంచందర్ గౌడ్, శరత్, వంశీ, వినోద్, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, తులసి, అభిజీత్, సతీష్, సింహాచలం తదితర యువజన నాయకులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దినేష్ గౌడ్ ఆధ్వర్యంలోని మియాపూర్ యూత్ వింగ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించింది. ఇది మియాపూర్ ప్రజల ఐక్యతను, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించింది. హేమాదుర్గ ఆలయంలో బోనాల ఉత్సవం ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బండి రమేష్ , యలమంచి ఉదయ్ కిరణ్, శరత్, ఎంఆర్‌కే చౌదరి, వంశీ, వినోద్, తులసి, ప్రవీణ్, రత్నచారి, నాగసాయి, సతీష్, అభిజీత్, వాసు, సింహాచలం తదితరులు సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. మియాపూర్ గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవం ఘనంగా సాగింది.టీఎన్ నగర్ బోనాల సంబరాలు పోచమ్మ తల్లి దేవాలయం: టీఎన్ నగర్ నిర్వాహకులు సంజయ్, నరసింహులు, బాబు, మాహి, అశోక్, ప్రవీణ్, కాశి, రాజేశ్ ఆహ్వానంపై యలమంచి ఉదయ్ కిరణ్ , రత్నాచారి, నాగసాయి, తులసి తదితర యువజన సభ్యులతో కలిసి ఆలయ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయ బోనాలతో, కోలాటలతో, అమ్మవారి పాటలతో తెలంగాణ జానపద సాంప్రదాయాలకు జీవం పోసారు. ఈ బోనాల పర్వదినం మన తెలంగాణ సమైక్యతకు, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచింది. "బోనాలు అనేవి మన సంస్కృతి సంపదకు నిలువెత్తు గుర్తింపు. ఈ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడమే కాదు, సమాజంలో ఐక్యతను, సేవా ధర్మాన్ని చాటే సందర్భం కూడా. యలమంచి ఉదయ్ కిరణ్, మియాపూర్ జనరల్ సెక్రటరీ , ట్రస్టు చైర్మన్అందరికీ బోనాల శుభాకాంక్షలు. మన సంస్కృతి మన గర్వం మన పండుగ మన ఐక్యత ప్రతీక అని ఆయన తెలిపారు.

# లబ్ధిదారుల జాబితాను వెంటనే ప్రకటించాలి!!

**- బీజేవైఎం మండల అధ్యక్షులు**
**- ముడుగు ప్రవీణ్**



జన్నారం,జులై 21,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రాజీవ్ యువశక్తి పథకం లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని బీజేవైఎం జన్నారం మండలం అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ కోరారు. సోమవారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రాజీవ్ శక్తి పథకం కింద ప్రభుత్వం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిందన్నారు. అయితే ఆ దరఖాస్తులను ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని, వాటిని పరిశీలించి లబ్ధిదారుల జాబితాను వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు.

# నిర్మల్ నుండి భైంసా వరకు నాలుగు వరసల లైన్ జాతీయ రహదారికి కి కేంద్రం పచ్చ జెండా





**- ఫలించిన మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ ల కృషి.**
**- రోడ్డు విస్తరణతో తీరనున్న ట్రాఫిక్ సమస్య, ప్రమాదాలు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 21 (నిజం చెపుతాం)నిర్మల్ నుండి కళ్యాణ్ ఎన్ హెచ్ 61 ప్రస్తుత రెండు 02 వరుసల రోడ్డును తెలంగాణ పరిధిలోని 53 కి.మీ లు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. గతంలో స్థానిక ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పాల్వాయి హరీష్ మరియు ఎంపీ గోడం నగేష్ డిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి ఈ రోడ్డు విస్తరణ పనుల పై విన్నవించడం జరిగింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 15 రోడ్లను నాలుగు వరుసల జాతీయ రహదారులుగా నిర్మాణం చేపట్టుటకు రూ. 33,690 కోట్ల వ్యయంతో 2028 సంవత్సరం వరకు పూర్తి చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన పూర్తి డి పి ఆర్ ను త్వరగా తయారు చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలతో పాటు, ట్రాఫిక్ సమస్యలు కూడా తీరనున్నాయి. జాతీయ రహదారి విస్తరణలో నిర్మల్ జిల్లా కు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ లు కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా తెలంగాణలో గడిచిన 11 సం. రాలలో వేల కి.మీ ల జాతీయ రహదారులను కేంద్రం ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని అన్నారు.

# బొమ్మరిల్లు హోమ్స్ అపార్ట్మెంట్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు..




శేరిలింగంపల్లి, జులై 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – అమీన్ పూర్ లో బొమ్మ రిల్లు హోమ్స్ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ ఓబుల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, కోశాధికారి హేమంత్, బొమ్మరిల్లు బిల్డర్ మహేందర్, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు స్థానిక నివాసితులు సమగ్ర సహకారం, సంఘీభావంతో సాగింది. ఈ వేడుకలో పలు ముఖ్యమైన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిళల కట్టుబాటు బోనాల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన సామూహిక భోజన కార్యక్రమంలో అన్ని వయసుల వారు పాల్గొన్నారు. బాలల మరియు మహిళల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. ఈ కార్యక్రమం కు కుటుంబ సభ్యులందరూ కలసి ఈ పండుగను ఒక ఇంటి వేడుకలా జరుపుకున్నారు. ఈ ఉత్సవానికి తమ విశేష సమయాన్ని కేటాయించిన ప్రతి కుటుంబానికి, సంఘ సభ్యులకు. బొమ్మరిల్లు హోమ్స్ ఉత్సవ కమిటీ బొమ్మరిల్లు హోమ్స్ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ ఓబుల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, కోశాధికారి హేమంత్, బొమ్మరిల్లు బిల్డర్ మహేందర్ లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 21 (నిజం చెపుతాం)నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆదేశాల మేరకు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్మల్ లో నిర్వహించిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమం ఆరంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అవమానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించినందుకు ఆయన దిష్టిబొమ్మను నిర్మల్ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థంగా రచించుకున్న రాష్ట్ర గీతాన్ని అవమానపరిచినందుకు బే షరతుగా క్షమాపణ చెప్పాలి... ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను ఆత్మ డైరెక్టర్ రామ్ రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు సమరసింహారెడ్డి, దేవరకోట ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్, సాయిబాబా ఆలయ చైర్మన్ బూరాజ్,నిర్మల్ మండల అధ్యక్షులు కుంట వేణుగోపాల్, హజార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# విద్యార్థులను పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





**- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 21(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గంనాగల్ గిద్ద మండల పరిధిలోని మొర్గి గ్రామంలోని మాడల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డిఅనంతరం మాజీ ఎమ్మెల్యే విద్యార్థులతో మరియు పాఠశాల యొక్క ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు ఏంటని వారిని అడిగి తెలుసుకున్నారు =ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి నారాయణఖేడ్ నియోజకవర్గంలో పలుచోట్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ మరియు వైరల్ ఫీవర్ వచ్చిన పట్టించుకునే పాపాన పోలేరు అని విమర్శించారు. అలాగే ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న విద్యార్థులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యొక్క వైద్యులకు మాజీ ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపర్ రిండెంట్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ బుజ్జి,మానూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేష్ సెట్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మాల్గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, శ్రీధర్ పటేల్, లక్ష్మణ్ నాయక్, చింటూ నరేష్, సంతోష్ కురుమ, రాములు,ఆసుపత్రి వైద్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయలు తదితరులు ఉన్నారు.

# దేవునిగూడా బీసీ సంఘం ఆధ్వర్యంలో వర్షాల కోసం కప్పతల్లి ఆటలు!!





జన్నారం,జులై 21,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని దేవునిగూడా గ్రామంలోని బీసీ సంఘం ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని,పంటలు బాగా పండాలని వేడుకుంటూ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. రోకలి బండకు కొత్త గుడ్డతో ఒక కప్పను కట్టి,దానిని రోకలిబండ మధ్యలో వేలాడదీసి,ఆ కప్పను పసుపు,కుంకుమలతో అలంకరించి ఊరేగించారు. ఆరుద్ర కార్తె ఆరంభమైన వాన జాడలేదు. రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లోకి ఎంట్రీ ఇచ్చినా వర్షాలు ముఖం చాటేస్తున్నాయి. వానలు లేక పంటసాగు సంక్షోభంలో చిక్కుకుంది. దీంతో రైతులు వాన దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు. వానలు కురవాలని ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా దేవతలను ఆరాధిస్తారు. ఒక్కోచోట కప్పలకు పెళ్లి చేస్తే,కొందరు వనాల్లో వంటలు చేసుకొని,బండ మీద భోజనం చేస్తూ అడవితల్లిని ఆరాధిస్తారు. గ్రామంలో ప్రతి ఇంటినుంచి బిందెలలో నీళ్లు తీసుకొచ్చి గ్రామంలో ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆచారం తరతరాలుగా వస్తున్నదని,గతేడాది ఆరుద్ర కార్తె ప్రారంభమయ్యేనాటికి అందరూ పంటల సాగులో బిజీగా ఉన్నారు. అయితే ఈ ఏడాది ఇంకా వానజాడే లేకపోవడంతో నాటిన విత్తనాలు కాపాడుకోడానికి స్ప్రింక్లర్లను ఆశ్రయిస్తున్నామని,వీటి ద్వారా చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ఇలా కరువు సంభవించినప్పుడు గ్రామదేవతను పూజించి కప్పతల్లి ఆడితే సకాలంలో వర్షాలు కురుస్తాయని,ఇది తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. గతంలో కరువు వచ్చినప్పుడు కూడా కప్పతల్లి ఆట ఆడడం వల్ల వర్షాలు కురిసాయని రైతులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు కొంతం సత్తన్న,ఉపాధ్యక్షులు దేవయ్య,నర్సయ్య,ప్రధాన కార్యదర్శి ఒడ్నల మల్లేష్,కార్యదర్శి బాపులు,మరియు గ్రామ పెద్దలు యూత్ అధ్యక్షులు ఒడ్నల రమేష్,సభ్యులు మచ్చ శ్రీకాంత్,పోకల భూమేష్,సాంబారి మల్లేష్,తిరుపతి, మహేష్,చంద్రయ్య,శివ,శంకర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 21(నిజం చెపుతాం) మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..సోమవారం నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో మంజూరు చేయించి నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మంత్రి దామోదర రాజనర్సింహ వస్తున్నారని ఆయన రావడమే కాదు నియోజకవర్గానికి ఆ మండల కేంద్రానికి ఎన్ని నిధులు తెస్తున్నారు సమాధానం చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మనూరు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ విజయ్,నాయకులు యాదవరావు పాటిల్, లక్ష్మణ్ నాయక్,సంతోష్ కురుమ,చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, నర్సాగౌడ్, రమేష్, విఠల్,రాములు తదితరులు ఉన్నారు.

# హనీమూన్ హత్య: జైలులో సోనమ్ రఘువంశీని చూసేందుకు రాని కుటుంబ సభ్యులు

# బీరవెల్లి గ్రామంలో బుద్ధుని విగ్రహం ఆవిష్కరణ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 21 (నిజం చెపుతాం).సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బుద్ధుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి స్వామి,జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే శాంతి మార్గాన్ని చూపెట్టింది గౌతమ బుద్ధుడు అని అంబేద్కర్ తన చివరి రోజులలో బౌద్ధ మతాన్ని స్వీకరించాడు అని అన్నారు ఈరోజు వీరవల్లిలో మాల సంఘ సభ్యులు అందరూ కలిసి గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ ఎల్లన్న, కుల పెద్దమనిషి రాజేశ్వర్, తాళ్ల చిన్నయ్య, నిమ్మల




ప్రేమానందం, మురళి, నిమ్మల గంగాధర్, ఎర్రన్న, రాజు, సాయి అన్న, నరసయ్య, బిఎస్ఐ జిల్లా ట్రెజరీ చేపూరి అడెల్లు, మాల మహానాడు జిల్లా ట్రెజరీ రోడ్డ గంగన్న, మాల సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జీవో నంబర్ 49ను రద్దు చేసే వరకు పోరాడుతాం






**- గుడిహత్నూర్ లో బంద్ సంపూర్ణం**
**- ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 21 ( నిజం చెపుతాం)ఆదివాసీల ఉనికి అస్థిత్వం మనుగడను దెబ్బతీసే టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ ను కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు విస్తరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జి ఓ నెం.49ను రద్దు చేయాలని కోరుతూ ఆదివాసి సంఘాల ఉమ్మడి ఆదిలాబాద్ బంద్ పిలుపులో బాగంగా గుడిహత్నూర్ మండల కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు,వర్తక వ్యాపారులు స్వచ్ఛందంగా పాటించి , ఆదివాసుల బంద్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా గుడిహత్నూర్ మండల కేంద్రంలో జరిగిన బంద్ లో పాల్గోన్న ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల రాజ్యాంగ పరమైన చట్టాలు హక్కులను తుంగలో తొక్కి టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ ను విస్తరిస్తామనటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలలో ఆదివాసులకు గల రాజ్యాంగ పరమైన చట్టాలు, హక్కులు అమలు విషయంలో ఫారెస్ట్ అధికారులు వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టినారు. ఇలాంటి అధికారుల వలననే ఆదివాసీల బతుకులు చిద్రమవుతున్నాయని ఆయన వాపోయారు. ప్రభుత్వాలకు ఆదివాసీల జీవితాలకన్నా, వన్యమృగాల ప్రాణాలు ముఖ్యమైనాయని, టైగర్ కన్జర్వేషన్ పేరుతో ఆ ప్రాంతాన్ని పెట్టుబడి దారులకు, ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు జరుగుతున్నట్లు ఆయన అనుమానం వ్యక్తపరిచినారు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ జి ఓ ను రద్దు చేసే వరకు నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్,ఆదివాసి సేన జిల్లా ముఖ్యసలహాదారులు ఉయిక లక్ష్మణ్ , ఆదివాసి విద్యార్థి సేన జిల్లా కన్వీనర్ కుంరం చత్రుఘన్,ఆదివాసి సేన గుడిహత్నూర్ మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావు,తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కోవ భగవన్,ఆదివాసి సేన గుడిహత్నూర్ పట్టణ అధ్యక్షులు తోడషం లక్ష్మణ్కోట్నక కేశవ్, ఆదివాసి సేన మండల ఉపాధ్యక్షులు తోడషం రమేష్ ,ఆదివాసి నాయకులు కుంరం అచ్చంత్ రావు, మేస్రం మోహన్, సేడ్మకీ గణేష్, దుర్వ కోసేరావు తదితరులు పాల్గోన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

అదిలాబాద్ జులై 21,(నిజం చెపుతాం న్యూస్) నిన్నరాత్రి అనుకుంటకు బంగారుగూడ మధ్య సమీపంలో అజిత్ సింగ్ రోడ్డుప్రమాదానికి గురి కావడంతో, ఈ ప్రమాదంలో ఆయన కాలు విరిగిపోయింది.ఆయనను అదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అజిత్ సింగ్ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నాడు. అజిత్ సింగ్ ను తెలుగుదేశం పార్టీ అదిలాబాద్ పట్టణ అధ్యక్షురాలు తోకల గంగమ్మ పరామర్శించి ,మనో ధైర్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోనం భాయి, అర్జునకౌర్, జితేందర్ సింగ్, తరుణ్, ఖతర్ సింగ్ లు ఉన్నారు



# పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల జాతర..





గండిపేట్, జులై 21 (నిజం చెపుతాం): బోనాల జాతరలో భాగంగా పోచమ్మ తల్లి దేవాలయంలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు కొనసాగాయి. ఈ బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం కట్టమైసమ్మ బోనాల కార్యక్రమంలో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ బోనాల జాతరలో నార్సింగి భారతీయ జనతా పార్టీ మున్సిపల్ మాజీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్, నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు నిండు నాగేష్, ఆంజనేయులు, చిక్కిరి రవి యాదవ్, మల్లేష్ యాదవ్, ఆర్కే మల్లేష్, ఆర్కే రాజు, జంగారెడ్డి, వడ్ల పవన్, కుమ్మరి చిన్నయ్య, కృష్ణ తోపాటు గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు.

# కుటుంబానికి ఆసరాగా ఉండాలనుకుంటే అనంత లోకాలకు

**- శిక్షణలోనే తనువు చాలించిన జవాన్..**
**- శోకసముద్రంలో కుటుంబ సభ్యులు**
**- వర్తమానూరు గ్రామంలో విషాదఛాయాలు**

ఇచ్చోడ జులై 21,(నిజం చెపుతాం న్యూస్ టుడే) బజార్హత్నూర్ ఆర్మీ జవాన్ వర్తమాన్నూర్ గ్రామానికి చెందిన నలువల ఆకాష్ 6 నెలల క్రితం అస్సాం రైఫిల్స్ లో జవానుగా ఎంపికయ్యాడు. జవాన్ గా శిక్షణ తీసుకుంటున్న క్రమంలో 20 కిలోమీటర్ల రన్నింగ్ చేస్తుండగా



ఒక్కసారిగా కుప్ప కూడిపోయాడు. అది గమనించిన అధికారులు ఆ యువకుడిని హుటా హుటిగా హాస్పిటల్ కు తరలించారు. రన్నింగ్ చేస్తున్న క్రమంలో ఆకాష్ బిహైడ్రేషన్ తో మృతి చెందినట్లు అధికారులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆ కుటుంబానికి తమ కుమారుడు అండగా నిలుచుకునే సమయంలోనే ఆ యువకుని మృతితో కుటుంబ శోకసముద్రంలో మునిగింది. మృతి చెందిన యువకుని మృతి దేహం ఆ యువకుని స్వగ్రమమైన వార్త మనోడికి తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందరితో కలిసి మెలిసి ఉండే ఆకాష్ మృతితో తన స్నేహితులు దిగ్బంద్ కి లోనవుతున్నారు. ఆకాష్ తో గ్రామంలో విషాదాచయలు అమ్ముకున్నాయి.

# జీవో నెంబర్ 49 ను నిలిపి వెయ్యాలి





**- ఈ జీవో వలన అన్ని వర్గాల వారికి అన్యాయం అవుతుంది**
**- తలమడుగు అంతట సంపూర్ణంగా స్వచ్ఛందంగా బంద్**

తలమడుగు జులై 21( నిజం చెపుతాం ప్రతినిధి): కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కారిడార్ పేరిట అక్రమంగా తీసుకొచ్చినటువంటి జీవో నెంబర్ 49ను వెంటనే రద్దు చేయాలి ఆదిలాబాద్ డివిజన్ ప్రదాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్ అన్నారు సోమవారం తలపెట్టిన బంద్ ను విజయవంతం చేశారు వారు ఈ ఈ అక్రమ జీవో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇలాంటి తీర్మానాలు లేకుండా దొంగ దారిన దొడ్డిదారిన తీసుకొచ్చినటువంటి ఈ జీవో నెంబర్ 49 వెంటనే రద్దు చేయాలి అని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యచరణ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అంతటా కూడా బంద్ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు తలమడుగు మండలం లో కూడా స్వచ్ఛందంగా సంపూర్ణంగా బంద్ పాటించారాని వారు తెలిపారు జీవో నెంబర్ 49 వలన ఆదివాసులకే కాకుండా జిల్లాలో నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల వారికి చాలా అన్యాయం జరుగుతోంది అటవీ శాఖ అధికారుల చేతిలో కీలుబొమ్మలా మారడం తప్ప వేరే గతి ఉండదు అటవీ శాఖ చట్టాల పేరుతో ఇక్కడి ప్రజలను అడవికి వెళ్లడానికి కనీసం వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా టైగర్ కారిడార్ పేరిట ఇక్కడ ఉన్నటువంటి కనిజ సంపదను దోచుకోవడానికి అక్రమ జీవో ని తీసుకువచ్చి అలాంటి వదంతులు ఏమీ ఉండవని చెబుతూ ప్రజలను మభ్యపెట్టడానికి అటవీ శాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు కానీ అటవి శాఖ అధికారుల మాటలను నమ్మకండి అమాయకమైన ఆదివాసి ప్రజలను ఇలాంటి మాటలు మభ్యపెట్టి పులుల పేరుతో ఫారెస్ట్ జోన్ పేరుతో వారిని భయభ్రాంతులకు పెట్టి అక్రమ కేసులు బనాయించి గ్రామాలను ఖాళీ చేసిన ఘటనలు నిర్దాక్షిణ్యంగా దాడులు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి కావున వాణిజ్యవార్తకులకు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో తమరికి ఒకటే విన్నవిస్తున్నాం జీవో నెంబర్ 49 అమలు అయితే రేపటి రోజున భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోంది కాబట్టి ఏ ఒక్క దుకాణం తెరవకుండా సంపూర్ణంగా స్వచ్ఛందంగా బంద్ చెయ్యడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో తలమడుగు మండల తుడుం దెబ్బ అద్యక్షుడు జంగల్ పోచన్న వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం భుజంగరావు మాజీ సర్పంచ్ రఘునాథ మండల యువజన అద్యక్షుడు దుర్వా నరేందర్ మండల ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

**- 11 మంది విద్యార్థులకు అస్వస్థత**
**- విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 21(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద మండల పరిధిలోని మొర్గి గ్రామంలోని మాడల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి బయలుదేరి విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో పాఠశాల యొక్క ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు ఏంటని వారిని అడిగి తెలుసుకున్నారు అలాగే ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న



విద్యార్థులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యొక్క వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపర్ రిండెంట్, నాగలిగిద్ద మండల ఎంఈఓ మన్మధ కిషోర్,పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు, గుండె రావు పాటిల్,శంకర్ ముదిరాజ్, ఆసుపత్రి వైద్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయ ఉన్నారు.

# లంబాడి సామాజిక వర్గాన్నికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి.

**- నేనావత్ శివ నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 21 (నిజం చెపుతాం)28నా చలో గాంధీ భవన్ లంబాడ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గాంధీ భవన్ ముందు నిరసన.బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్




# పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్

**- పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్**

ఆలేరు జూలై 21 (నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల ముఖ్య నాయకుల సమావేశం ఆలేరులోని పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత తెడ్డు ఆంజనేయులు వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కొలనుపాకలో సర్వే నెంబర్ 8 లో ఖాళీగా ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ భూముల కోసం సిపిఐ పార్టీ అనేక సందర్భాల్లో ఉద్యమాలు చేపట్టిందని,కలెక్టరేట్ ఎదుట ధర్నాలు,ఎమ్మార్వో కార్యాలయానికి ముట్టడులు,ఆలేరు నుండి యాదగిరిగుట్ట వరకు ఎమ్మెల్యే ఇంటి వరకు పాదయాత్రలు నిర్వహించామని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉండి,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి,వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.చాలా సందర్భాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను కలిసి




మెమోరాండం సమర్పించామని,ఆయన సహకారాన్ని కోరామని చెప్పారు.పేదల కోసం ఈ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని సిపిఐ మళ్లీ స్పష్టం చేసింది.ఈ సమావేశంలో సిపిఐ నాయకులు పోతు ప్రవీణ్,బొడ్డు ఆంజనేయులు,గ్యార బిక్షపతి,నాగయ్య,ఉపేందర్,కొలనుపాక గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి బోనాల పండుగలో అమ్మవారిని దర్శించుకున్న అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 21 (నిజం చెపుతాం) హైదరాబాదులో మహంకాళి బోనాల పండుగలో వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్.బండి శివరాజ్ ముదిరాజ్ ఫ్యామిలీ పిలుపుమేరకు నేడు హైదరాబాదులోని లింగంపల్లి మహంకాళి బోనాల పండుగకు అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజించడం జరిగింది.మహంకాళి బోనాలలో చివరి రోజు అయిన ఈరోజు బండి శివరాజ్ ముదిరాజ్ ఫ్యామిలీ పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకుని పూజించడం ఎంతో సంతోషదాయకమని ప్రతి సంవత్సరం ఇలాగే అందరూ సంతోషంతో పండగల జరుపుకోవాలని రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారు ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలని సతీష్ యాదవ్ తెలిపారు. ఆయన వెంట హైదరాబాద్ నగర బీసీ సంఘం నాయకుడు రాజు ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, కోన హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో యాంటి డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో....జూలై 21..నిజం చెపుతాం న్యూస్ రామచంద్రపురం పట్టణంలో సి. ఐ. వెంకటనారాయణ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల విద్యార్థులు పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... డ్రగ్స్ వల్ల విద్యార్థుల జీవితాలు పెడదారి పడతాయని, తద్వారా భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు ఈగల్ వారియర్స్ లో సభ్యులుగా ఉండి పోలీస్ శాఖకు, విద్యాసంస్థల యాజమాన్యానికి సహకరించాలన్నారు. డ్రగ్స్ విక్టిమ్స్ ఆచూకీని పోలీసు అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ..... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారుల పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. పోలీస్ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, మోడరన్ ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో గ్రంధాలయాలు కీలకం

**- కిరణ్.**



కాకినాడ, జూలై 21 (నిజం ప్రతినిధి) గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించడమే గాక కొత్త కొత్త ఆలోచనలు రేకెత్తించి సృజనాత్మకతను పెంపొందించడంలో కేంద్ర బిందువుగా నిలిచాయని తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికైన ఐడియల్ కళాశాల కరస్పాండెంట్ పి. ఎస్. ఎస్. కిరణ్ పేర్కొన్నారు. స్థానిక శ్రీ వేణుగోపాల సంస్కృత ప్రచార సభ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంఘ ఉపాధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మన భారతదేశం యొక్క చరిత్ర, సంస్కృతిని వేల సంవత్సరాల నుండి గ్రంథాల రూపంలో భద్రపరిచి భావితరాలకు అందించడం జరిగిందన్నారు. గ్రంథాలయ ఉద్యమంలో కీలకంగా వ్యవహరిస్తూ గ్రంథాలయాలను ప్రజలకు చేరువ చేసే కార్యక్రమాలను చేపట్టిన తన తల్లి చిరంజీవి కుమారి ఆశయ సాధనకు కృషి చేస్తానని కిరణ్ తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి ఎస్ ఎస్ కిరణ్ ,ఉపాధ్యక్షులుగా అడబాల రత్న ప్రసాద్, పి వెంకన్న బాబు, కార్యదర్శిగా చింతపల్లి సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా సలాది సాయి సత్యనారాయణ, పి. సుబ్బరాజు, కోశాధికారిగా కే. సాయి బాబా, కార్యవర్గ సభ్యులుగా వక్కలంక రామకృష్ణ, జివి కృష్ణంరాజు, జీవీకే వర్మ ,డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్, కె. ఆదినారాయణమూర్తి ,ఎస్.వి.ఆర్ ప్రభాకర్ ,పి. పాపారావు, ఏ .సత్య స్వరూప్, టీ . జయ కృష్ణ, బి. వెంకటేశ్వరరావు, డాక్టర్ టి.సత్యనారాయణ లను ఎన్నుకున్నారు. ఇటీవల దివంగతులైన పి చిరంజీవి కుమారి, సాధు సుబ్రహ్మణ్య శర్మ , గోళ్ల మూడి నాగేశ్వరరావు లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి పద్మజావాణి, డాక్టర్ శిరీష తదితరులు పాల్గొనగా బి ఎస్ ఆర్ కృష్ణ వందన సమర్పణ చేశారు.

# కళారంగానికి సేవ చేయటం అదృష్టం..



మచిలీపట్నం,జూలై 21,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో కళారంగానికి సేవచేసే అదృష్టం అందరికీ వుండదని,అటువంటి అదృష్ట వంతులు కొద్ది మందే వుంటారని పలువురు వక్తలు పేర్కొన్నారు.మచిలీపట్నంలో శ్రీ రామకృష్ణ నాట్యమండలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కళా కారులను గౌరవించుకోవటం మన సాంప్రదాయం అని గుర్తు చేశారు.అటు వంటి కళామ తల్లిని గత 50 సంవత్సరాలుగా గౌరవిస్తూ,సేవచేసుకోవటం సాధారణమైన విషయం కాదని అన్నారు.శ్రీ రామకృష్ణ నాట్యమండలి అటువంటి సేవచేస్తోందని ప్రశంసించారు.సస్థను దిగ్విజయంగా నడుపుతూ ఎందరో కళాకారులను ప్రోత్సహిస్తూ,వారికి గుర్తింపు తెస్తున్న జొన్నల గడ్డ జగన్మోహన రావు అభినందనీయుడని కొనియాడారు.కాగా వార్షికోత్సవం పురస్కరించుకొని జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో బందరు ఆర్టీసి డిపో మేనేజర్ టీ.పెద్ది రాజు,ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ,వ్యక్తిత్వ వికాస నిపుణులు విడియాల చక్రవర్తి,జొన్నల గడ్డ శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.అనంతరం 20 మంది కళాకారులకు సంస్థ తరుపున జొన్నల గడ్డ జగన్మోహన రావు ఆర్థిక సహాయం అందచేసారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్కు 73 ఆర్జీలు

**- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ %+%. బిందు మాదవ్.**

**- పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి.**



కాకినాడ, జూలై 21 (నిజం ప్రతినిధి): సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు 73 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# యోగ శివభారత్ జిల్లా విభాగంలో బంగారు పతకం గెలుచుకున్న న్యూ సెంచరీ స్కూల్ విద్యార్థులు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 21:- జేఎన్టీయూకే లో జరిగిన యోగ శివభారత జిల్లా జూనియర్స్ ,సబ్ జూనియర్ విభాగాలలో న్యూ సెంచరీ స్కూల్ కి సంబంధించిన విద్యార్థులు బంగారు పథకాలను సాధించారు జూనియర్ భాగంలో ఐ ఎరిక్ అనే విద్యార్థి ఫోర్ బెండింగ్ ఆసనంలో తన ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు అలాగే సబ్ జూనియర్స్ విభాగంలో జి ,శివచరణ్ అనే విద్యార్థి హ్యాండ్ బ్యాలెన్స్ ఆసనంలో ప్రతిభ కనబరిచి పథకాన్ని సాధించాడు ఈ పోటీలను సానా సతీష్ బాబు చారిటబుల్ ట్రస్ట్ తరపున నిర్వహించి గెలుపొందిన విజేతలకు బంగారు పథకాలను డిసిసిబి చైర్మన్ తుమ్మల వీరాస్వామి ( బాబు) , బిజెపి జిల్లా అధ్యక్షులు బికినీ విశ్వేశ్వరరావు రామకృష్ణ, జ్యోతుల రాజేష్, యోగ టీచర్ ఇందిరా చేతుల మీదుగా అందజేశారు.

# శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన బాపట్ల సిఐ రాంబాబు



బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సిఐ మరియు బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం వారు బాపట్లలో %చీ=×% కాలేజ్ లో శక్తి యాప్ ను ఎలా ఉపయోగించాలి, మరియు విద్యార్థులతో సంభాషించి శక్తి యాప్ ద్వారా విద్యార్థులచే శక్తి టెస్ట్ కాల్స్ చూపించటం ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు శక్తి యాప్ గురించి అవగాహన, శక్తీ వాట్స్ యాప్ కంప్లైంట్స్ ప్రాధాన్యత మరియు యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఎస్సై చంద్రావతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శాకాంబరీ అవతారంలో దర్శమిచ్చిన శ్రీ బాలాత్రిపురసుందరి అమ్మవారు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జులై 21 : -ఆషాడ బహుళ ఏకాదశీ సోమవారం సందర్భంగా కాకినాడ సూర్యారావు పేటలో కొలువైఉన్న శ్రీ బాలాత్రిపురసుందరి అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు చెరుకూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో దేవాలయం సిబ్బంది, భక్తులు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, ఫలాలను ఆలయం మొత్తం అతిసుందరంగాఅలంకరించారు.శాకాంబరీ దేవిగా అమ్మవారికి విశేష అలంకరణ చేశారు.దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డిఎల్వి రమేష్ బాబు, కమిటీ అధ్యక్షుడు గ్రంథి బాబ్జి, కార్యనిర్వహణాధికారి వీర్రాజు చౌదరి ప్రత్యేక చొరవతో దాతల సహకారంతో దాదాపు రెండు టన్నుల కూరగాయలు సేకరించి అలంకరణకు వినియోగించారు. సాయంత్రం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా చైర్మెన్ బాబ్జి, ఈవో వీర్రాజు చౌదరి తదితరులు ఎమ్మెల్యే కొండబాబును మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చాటనల మధ్య ఘనంగా ఆహ్వానించారు. ప్రసాదం అందించారు.అమ్మవారి కృపతో నగరాభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. డీసీ రమేష్ బాబు మాట్లాడుతూ కాకినాడ డీసీ కార్యాలయం పరిధిలోని అన్ని దేవాలయాలలో ఆషాఢమాసం సందర్భంగా శాకాంబరీ అలంకరణలు భక్తులను అలరించాయని అన్నారు. తదుపరి రాబోయే శ్రావణమాసం సందర్భంగా వివిధ దేవాలయాలలో సామూహిక కుంకుమార్చన, వ్రతాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తుల సహాయ సహకారాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నామన్నారు.కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




బాపట్ల( నిజం చెపుతాం)సీయం సహాయ నిధి నుండి - రూ. 19,46,083/- విలువ గల చెక్కలు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు .బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 27 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన %జవీ=ఖీ% చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభిమాన నాయకుడు మోదుగుల బసవ పున్నారెడ్డికి అభినందనల వెల్లువ



బాపట్ల( నిజం చెపుతాం) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం పొందిన మోదుగుల బసవపున్నారెడ్డిని బాపట్ల,రేపల్లె,వేమూరు నియోజకవర్గాలలోని బసవ పున్నారెడ్డి అభిమానులు శ్రేయోభిలాషులు మరియు వివిధ స్థాయిల్లో ఉన్న నాయకులు పార్టీ కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో ఆయనను కలిసి దుశ్యాలువా పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి అభినందనలు తెలియజేశారు. బసవ పున్నారెడ్డి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసి మరల ఆయన ముఖ్యమంత్రి అయ్యేవరకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు.

# బాధితుల సమస్య సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి .**



బాపట్ల (నిజం చెపుతాం ) పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. మా సమస్యలు పరిష్కరించండి అంటూ జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన అర్జీదారులు కలెక్టర్ ను వేడుకున్నారు. 191 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని ఆయా శాఖల అధికారులకు పురమాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. మిగిలిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ పరిధిలోకి దస్త్రాలన్నింటిని తీసుకురావాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఉన్న దస్త్రాలు, గతంలో ఉన్న దస్త్రాలన్నింటినీ ఏ ఐ లో ఉంచాలన్నారు. వారంలో ఒక లక్ష ఫైల్స్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పి4 అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పరిశీలనకు వెళ్లే సమయంలో గ్రామ కమిటీలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. అర్హులైన బంగారు కుటుంబాలు, మార్గదర్శిలు సరైన వారేనా, నీడ్ బేస్డ్ సర్వే సక్రమంగా జరుగుతుందా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే వారిని తొలగించాలని ఆదేశించారు. పి4 విధానంలో సవరణ ప్రక్రియకు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సూర్య ఘర్, స్వచ్ఛతాహి కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలన్నారు. రెండు రోజుల ముందుగానే ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపాలన్నారు. ప్రోటోకాల్ అమలు తీరులో సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది బదిలీల నేపథ్యంలో ఎన్.టి.ఆర్ పింఛన్ భరోసా పింఛన్ పథకం నగదు పంపిణీకి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి గారి ప్రత్యేక చోరువతో 160కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 21(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో కాబ్రస్థాన్ దగ్గర సోమవారం రోజు పట్టణంలో లో వోల్టేజ్ కారణంగా అనేకమంది ప్రజలకు మరియు వ్యాపారస్తులకు లో వోల్టేజ్ కారణంగా విద్యుత్ సమస్య ఏర్పడుతుందని పలు కాలనీలకు సంబంధించిన ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ప్రత్యేక చోరువతో 160కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది 160కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం వలన పట్టణంలోని నెహ్రూ నగర్,శాస్త్రి నగర్, బాపన్ గల్లి, కాలనీ ప్రజలకు ఓల్టేజి సమస్య తీరి వారికి నాణ్యమైన విద్యుత్ లభిస్తుందని 160కేవీ ట్రాన్స్ ఫార్మర్ నీ ఎమ్మెల్యే గారిని అడగాగానే వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ ని ఏర్పాటు చేసినందుకు పట్టణంలోని ప్రజలు వ్యాపారస్తులు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో తహెర్ అలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పండరి రెడ్డి,రామకృష్ణ,మాజీ ఎంపీటీసీలు,ఇనుజ్, గౌస్ చిస్తి, మజీద్,ముఖీద్, శంకర్ ముదిరాజ్, శివ రెడ్డి, మోహన్ రెడ్డి, శేకర్ లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

# నూకల వెంక రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.



నేరేడుచర్ల, జూలై 21 (నిజం చెపుతాం న్యూస్ ) నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డు కమలానగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటూమరణించడంజరిగింది.సోమవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి వారి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి భార్య కొడుకు కూతురుతో మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మంత్రి ఉత్తమ్ కుమార్ పద్మావతి రెడ్డి మీ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్తియాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# అంధురాలి పింఛన్ ఇవ్వాలని కలెక్టరుకి వినతి



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 21:- టైఫాయిడ్ జ్వరం వచ్చింది. దాని నిమిత్తం తలలో నరాలకు దెబ్బతిన్నాయని చికిత్సకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే సర్జరీ చేసిన కొద్ది రోజుల్లోనే కంటిచూపు కోల్పోయిందని అందువల్ల తనకు అంధుల పింఛన్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి ఓ యువతి వినతి పత్రాన్ని అందించి తమ ఆవేదనను వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ యువతి తల్లి, భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి సోమవారం కాకినాడలో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చింది. అక్కడ ప్రజా ఫిర్యాదులు కార్యక్రమం రద్దు చేసినందువల్ల కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న చెట్టు కింద దీనంగా కుటుంబ సభ్యులతో కూర్చున్నది. ఇంతలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కార్యాలయమునకు వచ్చి ఆమె వద్దకు వెళ్లి ఆమె ఇచ్చిన వినతి పత్రం తీసుకొని వీలైనంత తొందరలో ఫించన్ అందించేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సమస్యకు సంబంధించిన వివరాలను పావని తల్లి వివరించింది. ప్రత్తిపాడుకు చెందిన బిర్రా పావనికి రెండేళ్ల క్రితం టైఫాయిడ్ జ్వరం సోకిందని దాంతో మెదడుకులో ఉండే నరాలు దెబ్బతిన్నాయన్నారు. అందుకు చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చామన్నారు. అక్కడ తలకు చికిత్స నిర్వహించగా కొద్ది రోజుల తర్వాత కంటిచూపు కోల్పోయినట్లు ఆమె తల్లి వెల్లడించారు. అప్పటినుంచి ఆమె అన్ని మంచానికే పరిమితమై చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అందువల్ల ప్రభుత్వం అందించే పింఛను అందించాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి విన్నవించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రత్యేకమైన దృష్టి సారించి బాధిత యువతకి పింఛన్ అందించేందుకు చర్యలు చేపడతానని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు.

# స్వచ్ఛందంగా ఇచ్చోడ బంద్




ఇచ్చోడ జులై 21( నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని జీవో నెంబర్ 49 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో తలపెట్టిన బందు ఇచ్చోడ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుంచి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల వ్యాపార సముదాయాలు, హొటల్లు, చిరు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందుకు సహకరించారు. మరోవైపు ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలో జరగకుండా పోలీసులు పటిష్ట పందోబస్తు ఏర్పాటు చేశారు.

# జిల్లాలో పి-4 గ్రామసభలను పక్కాగా నిర్వహించాలి

**- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**





కాకినాడ, జూలై 21 (నిజం ప్రతినిధి):సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు సమావేశ మందిరంలో జిల్లా అధికారుల తోనూ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు తోను పి- 4 కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, జిల్లాస్థాయి అధికారులందరూ తమ శాఖల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను గుర్తించేసేందుకు గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బంగారు కుటుంబాలను ఎంపికచేసి మార్గదర్శిలు దత్తత తీసుకునేలా కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమ ఉద్దేశాన్ని తమ శాఖల పరిధిలోని కిందిస్థాయి సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మార్గదర్శగా బంగారు కుటుంబాలను ఈనెల 26వ తేదీ నాటికి స్వీకరణ పూర్తి చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో 1.2 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.పేదరికం లేని సమాజ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగున ఉన్న కుటుంబాలకు సంపన్న కుటుంబాలు సాయం అందించడమే పీ4 లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శకులుగా.. బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టడ జరుగుతుందన్నారు. సాయం చేసే వారిని మార్గదర్శిగా, సాయం పొందే వారిని బంగారు కుటుంబంగా పిలవడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పీ4 కార్యక్రమం కింద కాకినాడ జిల్లాలో 1.2 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రానున్న వారం రోజుల్లో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బంగారు కుటుంబాలను స్వీకరించడం పూర్తిచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 6, 149 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ నెలాఖరు నాటికి బంగారు కుటుంబాలను అడాప్ట్ చేసుకునే ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన సూచించారు. గతంలో సూచించిన విధంగా ఉద్యోగులు బంగారు కుటుంబాలను అడాప్ట్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఆగస్టు ఒకటవ తేదీ నుండి ప్రతి ఉద్యోగి 5 మంది మార్గదర్శలను గుర్తించి వారి ద్వారా ఒక్కొక్కరు ద్వారా ఐదు బంగారు కుటుంబాలను అడాప్ట్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ బంగారు కుటుంబాలను సందర్శించి రెండు నెలల్లో వారి అవసరాలు, సమస్యలను ఎలా అధిగమించాలో అందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. సహాయం చేయగలిగే స్థితిలో ఉన్న వ్యక్తులు మార్గదర్శకులుగా పేదరికంలో ఉన్న బంగారం కుటుంబాలకు చేదోడుగా నిలిచే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆగస్టు 15 నాటికి ప్రతి ఒక్క మార్గదర్శికి ఒక బంగారు కుటుంబం అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె . వెంకట్రావు, జిల్లా ప్రణాళిక అధికారి పీ.త్రీనాథ్, గృహ నిర్మాణ శాఖ పీ డి ఎన్ వి వి సత్యనారాయణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయకుమార్, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, ఎస్ ఈ ఆర్ అండ్ బి బి. కాంతు , బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జర్నలిస్టులు రాస్తారోకో





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కాకతీయ ప్రెస్ క్లబ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సెంటర్ లో ప్లకార్డ్తో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. నేడు జిల్లాలో కొనసాగుతున్న ముగ్గురు మంత్రుల పర్యటనను బహిష్కరించి నిరసన తెలిపారు. జర్నలిస్టుల పై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆగస్టు 15 నుంచి అమలు కానుంది. ఈ పథకంలో భాగంగా మహిళలకు 'జీరో ఫేర్ టిక్కెట్' జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ జీరో ఫేర్ టిక్కెట్లో ప్రయాణికుల ప్రయాణ వివరాలు, ఉచిత ప్రయాణం వల్ల వారికి ఆదా అయిన మొత్తం, మరియు ప్రభుత్వం 100 శాతం రాయితీని ఇస్తుందనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. దీనివల్ల రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులందరికీ తాము ఎంత లబ్ధి పొందారనే విషయం సులభంగా తెలుస్తుందని అన్నారు. ఇందుకోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# వెంటనే స్పందన -లింగంపేట దర్గాకు కరెంటు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల జూలై 21, (నిజం చెపుతాం)ప్రజల విజ్ఞాపనకు తక్షణ స్పందన %-% గ్రామస్తుల ప్రశంసలుజడ్చర్ల మండలంలోని లింగంపేట్ గ్రామంలో ఉన్న ప్రముఖ దర్గాలో కరెంటు సౌకర్యం లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే శ్రీ అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏడితో ఫోన్ ద్వారా మాట్లాడి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే సూచనతో విద్యుత్ శాఖ అధికారులు %-% ఎడి మరియు డిఇ వేగంగా స్పందించి, తక్కువ సమయంలో దర్గాకు కరెంటు సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా లింగంపేట గ్రామస్థులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారికి, అలాగే విద్యుత్ శాఖ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల పట్ల నిబద్ధత చూపించిన ప్రజా ప్రతినిధులకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.



# 8వ వార్డులో విస్తృతంగా పర్యటించిన చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సిములు



జడ్చర్ల జులై 21, (నిజం చెపుతాం) పుర చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఈరోజు హౌసింగ్ బోర్డ్, ప్రశాంత్ నగర్ ఏరియాలలో పర్యటించారు. కాలనీవాసులను అడిగి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ మరియు కాలనీలో లైట్లు ఏర్పాటు గురించి కాలనీవాసుల ముందే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి ఫోనులో వివరించడం జరిగినది. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులను తీసుకువెళ్లి కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేటట్లు ఆదేశించారు. పనులకు కావలసిన నిధుల గురించి వెంటనే ఎస్టిమేట్ వేసి పంపాలని ఎమ్మెల్యే తెలిపారు. తక్షణమే స్పందించడం పట్ల కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. త్వరలోనే కాలనీలో అన్ని సమస్యలు పూర్తి అయ్యేటట్లు కృషి చేస్తానని చైర్%శ్రీ% పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమ్మరి రాజు, కాలనీవాసులు ప్రహ్లాద రావు,సాంగ్ దేవ్,రాజేందర్, శ్యాంసుందర్,రజిత,లింగం,భరత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# తమ సొంత భూమి 448 సర్వేనెంబర్ లో ప్లాట్లు చేసి అమ్మిన దానిపై ఫిర్యాదు.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 21,( నిజం న్యూస్)447/2 సర్వే నెంబర్ డాక్యుమెంట్లతో మా కుటుంబానికి చెందిన 448 సర్వే నెంబర్ భూమిని ఆక్రమించి,ప్లాట్లుచేసి, అమ్మిన 1) పావురాల దర్గయ్య, 2) దేశ బోయిన వెంకటేశ్వర్లు, 3) కప్పురపు సురేష్ ,4) పావురాల ముత్తయ్య ఈ నలుగురిపై మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినద నీ అహమ్మద్ ఖాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ.మహబూబాబాద్. ఒక ప్రకటనలు తెలిపారు. ఈదుల పూసపల్లి రోడ్డులోని, అంబేద్కర్ కాలనీ వెనుక మా నాన్న యూసుఫ్ అలీ ఖాన్ పేరు మీద ఉన్న సర్వే నంబరు 448 భూమిలో పై నలుగురు తమ 447/2 సర్వేనెంబర్ మీద 1 ఎకరం 20 గుంటలలో భూమిలోనాలా కన్వర్షన్ తీసుకొని, మా భూమి అయిన 448లో దాదాపు 25 ప్లాట్లు చేసి 23 మందికి అమ్ముకోవడం జరిగినది. ఇట్టి విషయమై, మా పూర్తి డాక్యుమెంట్లతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో టౌన్ సి.ఐ. కి ఫిర్యాదు చేయడం జరిగినది. టౌన్ సి.ఐ. తమ సిబ్బందిని ఈ ఫిర్యాదు పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి, తదుపరి చర్యలకై రిపోర్ట్ ఇవ్వవలసిందిగా ఆదేశించడం జరిగినది.

# భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో 19వ విడత ఉచిత కంటి శిబిరం





ఏటూరునాగారం(ములుగు) జులై21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు నియోజకవర్గ భూ క్యా జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం వివిధ మండలాల వారీగా అనేకమంది పెద్ద సంఖ్యలో మహిళలు పురుషులు పేద ప్రజలు విచ్చేసి ఈ యొక్క అవకాశాన్నిఉపయోగించుకున్నారు 45 మంది కంటి ఆపరేషన్ కి ఎంపికయ్యారు జంపన్న గారు మాట్లాడుతూ సమాజ సేవకుడిగా ప్రజల నాయకుడిగా పనిచేస్తానని అన్నారు కంటి చూపు సమస్యను పరిష్కారం నాలో కదలికలను తీసుకొచ్చింది బి ఆర్ ఎస్ పార్టీ అధినేత గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం నాలో ఎంతో ఉత్తేజాన్ని నింపింది ఆ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని కంటి చూపుతో బాధపడకూడదు అని ఉచిత కంటి ఆపరేషన్కార్యక్రమాలతో మీ ముందుకు వచ్చాను అది ఎంతోమందికికంటిచూపునిస్తుంది అని అన్నారు ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా సమాజ సేవకుడిగా ప్రజా నాయకుడిగా పని చేస్తానని వారు అన్నారు ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వాదంతో దేవుని దీవెనతో ములుగు నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజల సేవలు తీస్తామని అన్నారు.

# జిల్లా కలెక్టర్లతో ప్రారంభమైన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.






ఏటూరునాగారం(ములుగు) జులై21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి,ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై సమీక్ష.ములుగు కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొంటున్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్, ఇతర అధికారులు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..

**- మాజీ గ్రంథాలయ చైర్మన్ బి ఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు పోరిక గోవింద నాయక్ మరియు లాకావత్ నరసింహ నాయక్ పరామర్శ**





గోవిందరావుపేట ప్రతినిధి జులై 21( నిజం చెబుతాం) గోవిందరావుపేట మండలం దుంపల్లిగూడెం గ్రామానికి చెందిన పున్నం ఓదెలుమల్లు వయసు 45 సంవత్సరాలు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీబాబు ఆర్థిక సహాయం ఏడు వేల రూపాయలు మరియు గోవిందరావుపేట బి ఆర్ఎస్ మండల పార్టీ మూడు వేల రూపాయలు మొత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్, దుంపలగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు బండి రాజశేఖర్, పన్నాల శ్రీరామ్ రెడ్డి, అజ్మీర సురేష్, ఎండి బాబర్, బొల్లం ప్రసాద్, భూక్య వెంకటస్వామి, బాసర బోయిన మల్లేష్, పున్నం రవి, పున్నం అజయ్ పున్నం రమేష్ మరియు నాం పూర్ణచందర్ పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**- హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, దనసరి అనసూయ సీతక్క, వివేక్ వెంకటస్వామి,వాకాటి శ్రీహరి,సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు**



మహబూబాబాద్, జులై, 21,టౌన్ రిపోర్టర్,హెచ్చు ప్రవీణ్( నిజాం న్యూస్ )వర్షాలు,వానాకాలం పంటల సాగు, యూరియా, ఎరువులు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై సమీక్ష జిల్లా నుండి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఏఓ శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఎహ్ఓ మరియన్న, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదినోత్సవ సంబరాలు

**- ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే 83వ జన్మదినోత్సవం సందర్బంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ.**



గోవిందరావుపేట ప్రతినిధి జులై 21 (నిజం చెబుతాం) గోవిందరావుపేట మండల కేంద్రంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి కేకులు కట్ చేసి మల్లికార్జున ఖర్గే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జట్టి సోమయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పెండం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్, మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, మండల నాయకులు సూరపనేని సాయిబాబు, మాజీ ఎంపిటిసి గోపిదాసు ఏడుకొండలు, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వరరావు, సూది రెడ్డి జయమ్మ,మాజీ సర్పంచ్ లావుడే లక్ష్మి జోగానాయక్, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు

# పోటీ చేయాలంటే 21 ఏళ్లు నిండాల్సిందే...




జడ్చర్ల జులై 21, (నిజం చెపుతాం) జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్కు పోటీ చేసే వారు ఖచ్చితంగా 21 ఏండ్లు నిండి ఉండాలి. ఏదైన గ్రామ సేవలకు కానీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల అధికారి, ఉద్యోగి, ప్రభుత్వ నిధుల నుంచి సహాయం పొందుతున్న ఏదేని సంస్థలోని ఉద్యోగి, శాసనసభ లేదా పార్లమెంట్ఉభయ సభలు చేసిన చట్టం కింద ఏర్పాటైన ఏదైనా సంస్థ కార్యనిర్వహక సభ్యుడు, ఉద్యోగి, వీరిలో ఎవరు కూడా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉన్న వారు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో మార్పు తీసుకొచ్చింది. ఈ సారి నోటా గుర్తు సైతం బ్యాలెట్పేపర్లో ఉండనుంది.

# గుర్తుతెలియని శవం ఆచూకీ లభ్యం



గోవిందరావుపేట ప్రతినిధి జులై 21 (నిజం చెబుతాం)అనుమానాస్పద స్థితిలో గోవిందరావుపేట మండలంలోని గుండ్ల వాగు ప్రాజెక్టులో మునిగి చనిపోయిన వ్యక్తి శవం ఆచూకీ లభ్యమైనట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. స్థానికుల ద్వారా సోమవారం మృతుడి విషయం వెలుగులోకి రావడం జరిగింది. వరంగల్ జిల్లా ఎనమముల గ్రామానికి చెందిన ఈసంపల్లి మణికుమార్ (26) ఎలక్ట్రిషియన్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత గురువారం ఉదయం ఆయన తండ్రి స్వామి తో కుటుంబ సమస్యల విషయమై వాగ్వాదం జరిగిందితదనంతరం ఇంట్లోంచి స్నేహితుడి ఫంక్షన్కు వెళతానని చెప్పి వెళ్లిన మణికుమార్ తిరిగి రాలేదు. శనివారం రోజున తన చెల్లెలు రాణికి ఫోన్ చేసి, “నాకు బ్రతకాలని లేదు, నేను చనిపోతున్నా, అందరూ మంచిగా ఉండండి” అని చెప్పి, కుటుంబసభ్యులు, స్నేహితులకు కూడా అదే సందేశం చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. కుటుంబ సభ్యులు మాణికుమార్ ఆచూకీ కోసం వెతుకుతూ ఉండగా సోమవారం ఉదయం పస్ర శివారు వద్ద గల గుండ్ల వాగులో గుర్తుతెలియని శవాన్ని చూసి గ్రామ ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు అక్కడికి వచ్చి మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు శవాన్ని చూసి అది తమ కుమారుడు మణికుమారేనని గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం పోలీస్ లు మృతదేహాన్ని కుటుంబసభ్యులకి అప్పగించారు.

# బెల్ షాపులను అరికట్టకపోతే తెలంగాణ టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 21(నిజం చెపుతాం ఏటూరు నాగారం) ఏటూరునాగారం మండలంలో మద్యం ఏరులై పారుతుంది యువత మద్యానికి బానిసలై యుక్త వయసులోనే చనిపోతున్నారు మండలంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నడిపిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మద్యం మాఫియా మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ కమిషన్లు తీసుకొని బెల్ట్ షాపులును చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు గ్రామాలలో గుడుంబా ఉచ్చలవిడిగానే తయారవుతుంది కనీసం గుడుంబా పైన కూడా అదేవిధంగా వ్యవహరిస్తున్నారు విచ్చలవిడిగా గుడుంబా మరియు మద్యం అమ్మకాలు ఎటువంటి స్పందన లేకపోవడం చోద్యం చూస్తున్నారని గ్రామస్తులకు చర్చించుకుంటున్నారూ ఏటూరు నాగారం మండలం నుండి మంగపేట మండలం మొత్తం కూడా బెల్ట్ షాపులన్నింటికీ సప్లై అంతా కూడా ఏటూరు నాగారం రాంనగర్ వైన్ షాపుల నుండి మంగపేట మండలానికి పెద్ద పెద్ద వాహనాల్లో బులెరాలో తరలించడం జరుగుతుంది చాలావరకు యువత బానిసలు అవుతున్నారు దీన్ని అరికట్టకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేయవలసి వస్తుందని ఏటూరునాగారం మండలంలో వీటితో షాపు గల్లికో షాపు ఇది ఎవరి కోసం ఎందుకోసం బెల్ట్ షాపుల ఎత్తివేయాలి చేయాలని లేనియెడల ఏటూర్ నాగారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని టిడిపి మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు మండల ఉపాధ్యక్షులు కంకణాల రామ్మూర్తి మండల కార్యదర్శి అజీజ్ కార్యకర్తలు పాల్గొన్నారు మీడియం సురేష్ మడవి మహేష్ మామిడి కొమరయ్య

# జర్నలిస్టులపై స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నా

### - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 21:భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్లో లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గం లో రాజకీయ నాయకులకు , అధికారులకంటే భిన్నంగా ఎటువంటి ఆశ ఆశయాలు లేకుండా వేతనాలు లేకుండా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి నాయకుల దృష్టికి తీసుకుపోతున్న పత్రిక, మీడియా సోదరులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలను నేను తీవ్రంగా ఖండిస్తూన్న. ఈ రోజు మీరు అధికారంలోకి రావడానికి అదే అవమానించబడ్డ మీడియా కారణమని మీకు తెలియజేస్తన్నా, జర్నలిస్టు సోదరులు లేకుంటే మీరు చేసిన ప్రోగ్రాములు మీరు చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లేవా అని అడుగుతా ఉన్నా మరి ఏ ఆశ లేకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వానైనా ఎండైనా ఏ సమయంలోనైనా వనకకుంట జనకకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను అధికారుల దృష్టిలకు నాయకుల దృష్టికి తీసుకువచ్చి అట్టి సమస్యలను పరిష్కార దిశగా ఈరోజు జర్నలిస్ట్ సోదరులు చేస్తా ఉన్నారు. మీ ఎమ్మెల్యే పదవి కంటే ఎక్కువ సేవ ఈరోజు మీడియా సోదరులు చేస్తా ఉన్నారు. కాబట్టి తక్షణమే స్థానిక ఎమ్మెల్యే గండ్ల సత్యనారాయణ రావు జర్నలిస్టు సోదరులకు బహిరంగ క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మహర్షి, చిరంజీవి, నాగరాజు, అరవింద్ పాల్గొన్నారు.

# ఆదివాసీల జోలికి వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తుడుం దెబ్బ తప్పదు!"



కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 21(నిజం న్యూస్) తెలంగాణ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమలులోకి తీసుకువచ్చిన జీవో నెం.49 ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఆదివాసీలు, రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ మండలాల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించబడింది.మహబూబాబాద్ జిల్లాలోని అన్ని ఏజెన్సీ మండలాల్లో ఈ బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. కొత్తగూడ మండలంలో కూడా ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, దొర పటేలు సంఘాలు భాగస్వామ్యం కావడం ద్వారా బంద్ విజయవంతమైంది.బంద్‌కు సహకరించిన మండల ప్రజలకూ, వ్యాపార వర్గాలకూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి, మల్లెల రాము మాట్లాడుతూ:కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రవేశపెట్టిన జీవో 49 ను తక్షణమే రద్దు చేయాలి. 600 కోట్లతో కొమరం భీం కన్వర్జెన్స్ కరిడార్ ఏర్పాటు చేయడం ద్వారా లక్షన్నర ఎకరాల ఆదివాసీ అటవీ భూములు వారి నుంచి పోతాయి. ఇది ఆదివాసీల అస్తిత్వం, సంస్కృతి, ఐదవ షెడ్యూల్ హక్కులకు విఘాతం కలిగించే చర్య. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కర్కశ విధానాలను తుడుం దెబ్బ ఒప్పుకోదు," అని హెచ్చరించారు.ఆదివాసీల డిమాండ్లు:1. రాష్ట్రంలో ఉన్న నాలుగు ఐటీడీలను పునరుద్ధరించి, 29 శాఖల జీవోలను కలిపి చట్టబద్ధత కల్పించాలి. 2. %హాజ (ఱతీఱఖుశ్రీ ూాఎజఱంశీతీఎ జశీబఅఎఱశ్రీ%) ను ఏర్పాటు చేయాలి. 3. %జీూా% వరంగల్ స్థానంలో కొత్త జీవో జారీ చేసి, ఐటీడి ద్వారా ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీలు ప్రకటించాలి4. ఆదివాసీ మంత్రి, ఎమ్మెల్యేలు ఐదవ షెడ్యూల్ చట్టాలను అమలు చేయాలి. 5. పెండింగ్ లో ఉన్న ఆదివాసీ సాగు భూములకు %=ాఖీ=% పట్టాబుకులు ఇవ్వాలి.కార్యక్రమంలో పాల్గొన్న వారు:తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన జిల్లా నాయకులు కుంజ నర్సింహారావు, పూనేం సందీప్ దొర, ఈక విజయ్, మల్లెల సారయ్య, ఈసం రామస్వామి, లక్ష్మి నర్సు, సమ్మయ్య, జీవన్, మోకాళ్ళ సుధీర్, ఈక వెంకట్, లక్ష్మీ నారాయణ, వట్టం శ్రీనుబాబు, ఉద్యోగ సంఘం ప్రతినిధులు సిద్ధబోయిన బిక్షం, చుంచా సారయ్య, వాసం కిషేందర్ తదితరులు పాల్గొన్నారు

# పని గంటల పెంపుకు వ్యతిరేకంగాజులై 31న కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయండి



తొర్రూరు జూలై21 (నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో అదనంగా రెండు గంటల పని పెంపుకు వ్యతిరేకంగా జూలై 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులను పని గంటలు పెంచి పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికే అన్నారు. ఎనిమిది గంటల పని నుండి నేడు 10 గంటల వరకు ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని అమలు కావాలని దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో భాగంగా ప్రజా పరిపాలన అంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గంపై భారాన్ని మోపటం తలలోని ద్వంద అవకాశవాద వైఖరిని తెలియజేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల ముందు జరిగే ధర్నాలో భాగంగా జూలై 31న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కార్మిక ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ధర్నాలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేయాలని అయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరవపల్లి తొర్రూర్ ఏరియా అధ్యక్షులు శ్రీరామ్ పుల్లయ్య,తోపాటు మున్సిపల్ యూనియన్ తొర్రూర్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి మాచర్ల మురళి ఎర్ర సురేష్ ధర్మారం రాజు నల్ల ఉప్పలయ్య యాకయ్య పల్లె సోమక్క వేరుకుల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# సర్ఫరాజ్ స్లిమ్‌గా మారడంపై స్పందించిన కేపీ... ఆ క్రికెటర్‌కు చెప్పాలని సూచన



భారత క్రికెట్ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ రెండు నెలల్లో 17 కిలోల బరువు తగ్గి సన్నబడటంపై ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ స్పందించాడు. సర్ఫరాజ్ ఖాన్ తిరిగి టెస్టుల్లో స్థానం సంపాదించేందుకు ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాడు. దీనికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. సర్ఫరాజ్ సన్నగా మారడంపై పీటర్సన్ సంతోషం వ్యక్తం చేశాడు.ఫిట్‌నెస్ సమస్య కారణంగా జాతీయ జట్టులో స్థానం కోల్పోయిన యువ బ్యాట్స్ మన్ పృథ్వీ షా గురించి కూడా కేపీ ప్రస్తావించాడు. సర్ఫరాజ్ ఎలా స్లిమ్ గా మారాడో పృథ్వీ షాకు చూపించాలని పేర్కొన్నాడు.సర్ఫరాజ్ ఖాన్ చేసిన ప్రయత్నం అద్భుతమని, అతడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పీటర్సన్ అన్నాడు. బరువు తగ్గడం మైదానంలో మరింత మెరుగైన, నిలకడైన ప్రదర్శన చేయడానికి తోడ్పడుతుందని తెలిపాడు. తిరిగి జాతీయ జట్టుకు ఆడాలనే సర్ఫరాజ్ సంకల్పం తనకు నచ్చిందని కొనియాడాడు. అదే సమయంలో, సర్ఫరాజ్ స్లిమ్ గా మారిన విషయం పృథ్వీ షాకు ఎవరైనా చెప్పాలని, అప్పుడు అతను కూడా ఇలా మారే అవకాశం ఉందని పీటర్సన్ అభిప్రాయపడ్డాడు.


# ఆషాడ మాసం సందర్భంగా.. శివునికి రుద్రాభిషేకం చేసిన,అర్చకులు మాణిక్యం కుమార్





రామగుండం జూలై 21,( నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా, అంతర్గాం మండలం రాయదండి గ్రామం లోని,శ్రీ స్వయంభు చిలుకల రామేశ్వర స్వామి దేవుని ఆలయంలో ఆషాడ మాసం చివరి సోమవారం సందర్భంగా శివునికి రుద్రాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాణిక్యం కుమార్ మాట్లాడుతూ..ఆషాడ మాసం ఏకాదశి చివరి సోమవారం సందర్భంగా,శివునికి గ్రామంలోని భక్తులచే అమావాస్య రుద్రాభిషేకం చేయడం జరిగింది.అనంతరం 51 వేల బిళ్వపత్రాలతో.. బిళ్వఆర్చన కార్యక్రమం నిర్వహించి,పూజకు వచ్చినటువంటి భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, వచ్చినటువంటి భక్తులకు మహారథి,తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగిందని,అర్చకులు మాణిక్యం కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో..గ్రామంలోని భక్తులు,కుటుంబ సభ్యులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్: సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీఅధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలంఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

# విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



తొర్రూరు జూలై21(నిజం చెప్పుతాం) తొర్రూరు పట్టణంలోని కంటయపాలెం రోడ్డులో ఈనెల 31న ఉదయం 8 గంటలకు సపరివార పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి శివాలయ నూతన శిఖర ప్రతిష్ట పూర్వక సుబ్రహ్మణ్యేశ్వర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిలను సోమవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆలయ పున:నిర్మాణ దాతలు పత్తి చిలుకమ్మ-సమ్మయ్య ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కిన్నెర గురువయ్య, భూతం భరత్ కుమార్,పత్తి లక్ష్మణ్,పస్తం లక్ష్మణ్,పేర్ల సంతోష్, సిరిగిరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.